**పేదలకు రేషన్ కార్డు ఎంతో కీలకం**




# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd

**సమన్వయంలో పనిచేసి రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీ మీట్‌ను విజయవంతం చేద్దాం**




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 205 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- బుధవారం 23 జులై 2025


### ధన్‌ఖర్ రాజీనామాకు

# రాష్ట్రపతి ఆమోదం

### - జగదీప్ ధన్‌ఖడ్ ఆయురారోగ్యాలతో ఉండాలని మోదీ ఆకాంక్ష



**న్యూఢిల్లీ,జూలై 22 (పిసిడబ్ల్యూన్యూస్):** ఉప రాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామా సమర్పించగా.. మంగళవారం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము దానికి ఆమోదం తెలిపారు. ఈ సమాచారాన్ని రాష్ట్రపతి కార్యాలయం హోంమంత్రిత్వ మిగతా2లో...

### రాష్ట్రపతి ముర్ముతో డిప్యూటి ఛైర్మన్

# హరివంశ్ భేటీ

### - మర్యాదపూర్వక భేటీ అంటూ ప్రకటన విడుదల



**న్యూఢిల్లీ,జూలై 22 (పిసిడబ్ల్యూన్యూస్):** రాజ్యసభ డిప్యూటీ- చైర్మన్ హరివంశ్ మంగళవారం రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిశారు. సోమవారం సాయంత్రం జగదీప్ ధన్‌ఖర్ ఉప రాష్ట్రపతిగా రాజీనామా చేయగా మంగళశార్ రాష్ట్రపతి దానిని ఆమోదించారు. ఈ నేపథ్యంలో హరివంశ్ రాష్ట్రపతిని కలువడం చర్చనీయాంశంగా మారింది. మిగతా2లో...

### రికార్డు స్థాయిలో మహిళల

# ఉచిత ప్రయాణం

### - ఆడబిడ్డలకు సిఎం శుభాకాంక్షలు



**హైదరాబాద్,22 (పిసిడబ్ల్యూన్యూస్):** ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహాలక్ష్మి స్కీమ్ ప్రారంభించిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ పథకాన్ని అమలు చేసింది. 18 నెలలుగా ఎలాంటి ఆటంకం లేకుండా విజయవంతంగా సాగుతోన్న మహాలక్ష్మి స్కీమ్ అరుదైన మైలురాయిని అందుకుంది. ఈ స్కీములో భాగంగా ఇప్పటి వరకు 200 కోట్ల మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించారు. మహాలక్ష్మి స్కీమ్ ఈ అరుదైన ఘనత అందుకోవడంపై సీఎం మిగతా2లో...



### అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు

# పేదలకు చేరాలి

**ప్రభుత్వ లక్ష్యలు నెరవేరేలా కలెక్టర్లు కృషి చేయాలి**

**పథకాల ఫలితాలు అందేలా క్షేత్రస్థాయి చర్యలు**

**వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లకు మంత్రుల ఆదేశం**

**హైదరాబాద్,జూలై 22 (పిసిడబ్ల్యూన్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పలు అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో జిల్లా కలెక్టర్లు కీలకంగా వ్యవహరించాలని, ఆయా సంక్షేమ ఫలాలు పేద ప్రజలకు చేరే విధంగా తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం ఉదయం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వివిధ శాఖల ముఖ్య కార్యదర్శులు,కార్యదర్శులు, విభాగాధిపతులతో అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, భూభారతి, వివిధ రెసిడెన్షియల్ స్కూళ్లలో భోజన, మౌలిక వసతుల ఏర్పాటు, వనమహోత్సవంలో మొక్కలు నాటడం, మహాలక్ష్మి పథకం తదితర అంశాలపై సమీక్ష చేశారు. రాష్ట్ర మంత్రులు వివిధ అంశాల వారీగా జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వ లక్ష్యాల మేరకు కలెక్టర్లు, అధికారులు నిర్విరామంగా కృషి చేయాలని తెలిపారు. మిగతా2లో...



# ఐటి మినహాయింపులో కాంగ్రెస్‌కు చుక్కెదురు

### - 199 కోట్లకు పన్ను చెల్లించాలని ట్రిబ్యునల్ ఆదేశం

**న్యూఢిల్లీ,జూలై 22 (పిసిడబ్ల్యూన్యూస్):** పన్ను మినహాయింపు ఇవ్వాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ చేసిన విజ్ఞప్తిని ఆదాయ పన్ను అప్పీలేట్ ట్రిబ్యునల్ తోసిపుచ్చింది. రూ.199 కోట్ల విరాళాలపై ఆలస్యంగా రిటర్నులు దాఖలు చేయడం ఉల్లంఘన కిందకే వస్తుందని, చట్టప్రకారం మొత్తం మిగతా2లో...

### బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై

# వెనకడుగు లేదు

**ఎలాటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సిద్ధం**

**అవసరమైతే న్యాయపోరాటినికి కూడా వెనకాడం**

**కేంద్రం దీనిని వెంటనే ఆమోదించి చిత్తశుద్ధి చాటాలి**

**రామచంద్రరావు లీగల్ నోటీసులకు జడిసేది లేదు**

**మీడియాతో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క**



**హైదరాబాద్, 22 (పిసిడబ్ల్యూన్యూస్):** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై న్యాయపరమైన సమస్యలు వస్తే ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని తెలంగాణ డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. కులగణన సర్వే ఆధారంగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని నిర్ణయించామన్నారు. సచివాల యంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ.. బిసి రిజర్వేషన్లలో వెనక్కి పోయే ప్రసక్తి లేదని మిగతా2లో...

### బీసీలను మోసం చేయడమే

# కాంగ్రెస్ అసలు వైఖరి

### - బీఆర్ఎస్ పార్టీ




### పరకాల సమ్మయ్య అక్రిడేషన్ కార్డు రద్దు చేసి

# చర్యలు తీసుకోవాలి



- **బ్లాక్ మెయిల్‌కు పాల్పడుతున్న సమ్మయ్యపై కలెక్టర్ ఎస్పీకి ఫిర్యాదు**
- **కలెక్టర్ ఎస్పీ కార్యాలయంలో వినతి పత్రం అందజేసిన కాకతీయ ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు**



**భూపాలపల్లి,జూలై 22 (పిసిడబ్ల్యూన్యూస్):** అక్రమాలకు పాల్పడుతూ జర్నలిస్టు వృత్తికే కళంకం తెస్తున్న పరకాల సమ్మయ్య అక్రిడేషన్ కార్డు రద్దు చేసి అతనిపై చర్యలు తీసుకోవాలని కాకతీయ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు మంగళవారం జిల్లా కలెక్టర్, ఎస్పీలకు ఫిర్యాదు చేశారు.యూట్యూబ్ ఛానల్ పేరుతో ప్రజలను ,అధికారులను బెదిరిస్తూ అక్రమ వసూళ్లకుపాల్పడుతూ జర్నలిజం వృత్తికే విలువ లేకుండా చేస్తున్న పరకాల సమ్మయ్య గౌడ్ పై చర్యలు తీసుకోవాలని వినతిలో పేర్కొన్నారు.ప్రెస్ క్లబ్ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ కరణ్ ఖరే ను వేరు వేరుగా కలిసి ఫిర్యాదు చేశారు.వారు మాట్లాడుతూ. జిల్లా కేంద్రంలోని సి ఆర్ నగర్ లో నివాసము ఉంటూ మేడారం యూట్యూబ్ ఛానల్ పేరుతో ఇష్టారాజ్యంగా చలామణి అవుతున్న పరకాల సమ్మయ్య గౌడ్ మరో పత్రికలో (న్యూస్ భూమ్) అక్రిడేషన్ కార్డు పొంది (కార్డు నం జెఎస్ బీడీ 03 పని చేస్తున్నట్లు ఫిర్యాదులో తెలిపారు.తాను నడిపిస్తున్న యూట్యూబ్ చానెల్ కు అనుమతులు, హక్కులు లేవనీ ఫిర్యాదులో తెలిపారు సమాజంలో తాను జర్నలిస్టునని చెబుతూ బ్లాక్ మెయిల్ చేస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడు తున్నా రని తెలిపారు. సమ్మయ్యపై పెద్దపెల్లి, భూపాలపల్లి, హుజురా బాద్ పోలీస్ స్టేషన్ లలో పలు కేసులు నమోదు తో పాటు భూపాలపల్లిలో రౌడీషీట్ ఓపెన్ చేశారని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలను అధికారులను బెదిరింపులకు పాల్పడుతూ జర్నలిస్టుగా చెలామని అవుతున్న సమ్మయ్య గౌడ్ అక్రిడేషన్ కార్డును రద్దు చేయాలని, ఆయనపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కాకతీయ ప్రెస్ క్లబ్ కు చెందిన జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ధన్‌ఖర్ రాజీనామాకు రాష్ట్రపతి ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

శాఖకు తెలియజేసింది. అలాగే దీనికి సంబంధించి త్వరలో నోటిఫికేషన్ జారీ కానుంది. అనారోగ్య కారణాలతో ధన్‌ఖడ్ రాజీనామా చేస్తున్నాట్లుగా ప్రకటించారు. అయితే ఆయన రాజీనామాపై ఎలాంటి అనుమానాలు ప్రభుత్వం పక్షాన వ్యక్తం కాలేదు. సరికదా ఆయన ఆయురారోగ్యా లతో ఉండాలని కోరుకుంటున్నానని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. ఉప రాష్ట్రపతి పదవితో సహా వివిధ హోదాల్లో ధన్‌ఖడ్ దేశానికి సేవలు అందించారని అన్నారు. రాజ్యసభ ఛైర్మన్ హోదాలో పార్లమెంటు– వర్షాకాల సమావేశాల తొలిరోజున కార్యక్రమాలను సజావుగా నిర్వహించిన ధన్‌ఖడ్.. రాత్రి కల్లా అనూహ్యంగా రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు పంపారు. అనారోగ్య కారణాల వల్లే తాను పదవి నుంచి వైదొలుగుతున్నట్లు– అందులో పేర్కొన్నారు. వైద్యుల సూచనల మేరకు ఆరోగ్యానికి ప్రాధాన్యమిస్తూ.. రాజ్యాంగంలోని ఆర్టికల్ 67(ఎ)కు అనుగుణంగా నేను ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నా. బాధ్యతల నిర్వహణలో నాకు అండగా నిలిచిన రాష్ట్రపతికి కృతజ్ఞతలు. పదవీకాలంలో మేం చాలా ప్రశాంతమైన, అద్భుతమైన వర్కింగ్ రిలేషన్‌ను కొనసాగించాం. ప్రధాన మంత్రి, మంత్రి మండలికీ హృదయపూర్వక కృతజ్ఞతలు అని ధన్యవాదాలు చెప్పారు. 2022 ఆగస్టు 11న ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన ధన్‌ఖడ్‌కు 2027 ఆగస్టు వరకూ పదవీకాలం ఉంది. అయితే రెండేళ్ల 344 రోజులకే ఆయన వైదొలగాలని నిర్ణయించుకున్నారు. దేశ 14వ ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వర్తించిన ఆయన సోమవారం సాయంత్రం వరకూ ఆరోగ్యంగా కనిపించినప్పటికీ రాత్రికి అదే కారణంతో రాజీనామా చేయడం అందర్నీ ఆశ్చర్యపరుస్తోంది. ధన్‌ఖడ్ రాజీనామా ఊహించని పరిణామమని కాంగ్రెస్ వ్యాఖ్యానించింది. ఆరోగ్య అంశం కంటికి కనిపిస్తున్నా కనిపించనివి ఏవో దీనివెనక ఉండి ఉంటాయని అనుమానం వ్యక్తంచేసింది.

# రాష్ట్రపతి ముర్ముతో డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రపతి భవన్ 'ఎక్స్' పోస్ట్‌లో భేటీకి సంబంధించిన చిత్రాన్ని షేర్ చేసింది. రాజ్యసభ డిప్యూటీ– ఛైర్మన్ హరివంశ్ రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్మును మర్యాదపూర్వకంగా కలిసినట్లు– తెలిపింది. జగదీప్ ధన్‌ఖర్ పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తొలిరోజే పదవికి రాజీనామా చేసి అందరికీ షాక్ ఇచ్చారు. మంగళవారం రాజ్యసభలో ఉదయం హరివంశ్ సభకు అధ్యక్షత వహించారు. అయితే, విపక్షాల ఆందోళనలతో ప్రారంభమైన కొద్దిసేపటికే రాజ్యసభ కార్యకలాపాలు బుధవారానికి వాయిదాపడ్డాయి. ఉపరాష్ట్రపతి రాజీనామా కారణంగా రాజ్యసభ ఛైర్మన్ పదవి సైతం ఆటోమేటిక్‌గా ఖాళీ అయ్యింది. ఉపరాష్ట్రపతి ఎగువ సభకు ఎక్స్–అఫిషియో ఛైర్మన్. ఈ పరిస్థితుల్లో ఆయన రాజీనామాకు రాష్ట్రపతి ఆమోదం తెలుపడంతో వర్షాకాల సమావేశాల్లో రాజ్యసభ కార్యకలాపాలు మొత్తం డిప్యూటీ– ఛైర్మన్ హరివంశ్ చూసుకోనున్నారు. పార్లమెంట్ సమావేశాల తొలిరోజున జగదీప్ ధన్‌ఖర్ చురుగ్గానే కనిపించారు. ఉదయం సభలో సానుకూలంగా చర్చలు జరపాలని ఆయన సభ్యులకు సూచించారు. జస్టిస్ యశ్వంత్ వర్మపై అభిశంసన తీర్మాన నోటీసును అంగీకరించిన ఆయన.. ప్రక్రియను వివరించారు. జస్టిస్ శేఖర్ యాదవ్‌పై సమర్పించిన అభిశంసన నోటీసులో ఒక ఎంపీ డబుల్ సంతకంపై విచారణను చేయనున్నట్లు– తెలిపారు. అయితే, ఆరోగ్య కారణాలు పేర్కొంటు– ఆయన తక్షణం అమలులోకి వచ్చేలా ఆయన పదవికి రాజీనామా చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు పంపిన రాజీనామా లేఖలో వైద్యుల సూచన మేరకు ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యం ఇచ్చేందుకు రాజీనామా చేస్తున్నట్లు– ఆయన వెల్లడించారు.ఆయన మార్చిలో ఎయిమ్స్‌లో చేరారు. ఆ తర్వాత వైద్యులు ఆయనను ఢిల్లీ వెలుపలకు వెళ్లకుండా ఉండాలని సూచించారు. జూన్‌లో ఉత్తరాఖండ్‌లోని కుమావున్ విశ్వవిద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన వేదికపైనే స్పృహ కోల్పోయారు. ఆ రోజు వేడి పరిస్థితులు ఉన్నట్లుగా అధికారులు తెలిపారు. ఈ నెల ప్రారంభంలో ఆయన కేరళలో పర్యటించారు. ఈ సమయంలో ఆరోగ్యం క్షీణించగా.. భార్య ఆయనకు అండగా ఉన్నారు. జులై 17న ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో స్వల్పంగా అస్వస్థతకు గురయ్యారు. వెంటనే ఆయన భార్య మంచినీళ్లు తీసుకువచ్చి ఇవ్వగా పరిస్థితి మెరుగైంది. ఈ క్రమంలోనే ఆయన ఆరోగ్య పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని వైద్యుల సూచనల మేరకు కీలక బాధ్యతల నుంచి తప్పుకున్నట్లు– తెలుస్తున్నది.

# రికార్డు స్థాయిలో మహిళల ఉచిత ప్రయాణం

(మొదటి పేజీ తరువాయి)

రేవంత్ రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. 18 నెలల ప్రజా పాలనలో 200 కోట్ల జీరో టికెట్ల మైలురాయిని దాటి ఆడబిడ్డల ఉచిత బస్సు ప్రయాణ పథకం విజయవంతంగా కొనసాగుతుండటం ఆనందంగా ఉందన్నారు.లబ్ధిదారులైన ప్రతి ఆడబి డ్డకు అభినందనలు తెలుపుతున్నానని అన్నారు. ఈ పథకాన్ని దిగ్విజయంగా అమలు చేయడంలో భాగస్వాములైన ఆర్టీసీ కార్మికులు, సిబ్బంది, యాజమాన్యానికి సీఎం రేవంత్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# ఐటీ మినహాయింపులో కాంగ్రెస్‌కు చుక్కెదురు

(మొదటి పేజీ తరువాయి)

ఆదాయానికి పన్ను చెల్లించాలని స్పష్టం చేసింది. 2017–18 సంవత్సరానికి సంబంధించి ఆదాయపన్ను రిటర్న్‌ల గడువు తేదీ డిసెంబర్ 31, 2018లో ముగియగా.. నిర్ణీత గడువులో రిటర్నులు దాఖలు చేయడంలో కాంగ్రెస్ విఫలమైంది. 2019 ఫిబ్రవరి 2న వాటిని దాఖలు చేసింది. రూ.199 కోట్ల విరాళంలో రూపంలో వచ్చాయని చూపుతూ పన్ను మినహాయింపు కోరింది. అయితే, దీనిని 2019లో పరిశీలించిన ఐటీ– అధికారులు.. దాతల నుంచి ఎక్కువ మొత్తంలో విరాళాలు స్వీకరించినట్లు– కనుగొన్నారు. ఒక్కొకరి నుంచి గరిష్ఠంగా రూ.2వేల వరకు మాత్రమే విరాళం ఇచ్చే ఆస్కారం ఉండగా.. 14.49లక్షలను నగదు రూపంలో తీసుకున్నట్లు– గుర్తించారు. పన్ను మినహాయింపు విజ్ఞప్తిని తోసిపుచ్చిన ఐటీశాఖ అధికారులు.. మొత్తానికి పన్ను చెల్లించాలంటూ నోటీసులు పంపించారు. ఈ నిర్ణయాన్ని కమిషనర్ ఆఫ్ ఇన్‌కమ్ టాక్స్ (అప్పీల్స్) సమర్థించారు. ఇన్‌కమ్ టాక్స్ అప్పీలేట్ ట్రిబ్యునల్‌కు వెళ్లినప్పటికీ తాజాగా అక్కడ కూడా చుక్కెదురైంది. దీంతోఆదాయపన్ను నోటీసుకులకు సంబంధించి కాంగ్రెస్ పార్టీకి మరోసారి చుక్కెదురయ్యింది.

# తెలంగాణలో మూడ్రోజులు భారీ వర్షాలు



**హైదరాబాద్,జూలై 22 (పిసిడబ్ల్యూన్యూస్):** ఉపరితల ఆవర్తనాల ప్రభావంతో తెలంగాణలో మూడు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రక టించింది. రాష్ట్రంలో పలు జిల్లాలకు ఇవాళ రెడ్ అలర్ట్ జారీ చేసినట్లు– వాతావరణ శాఖ సంచాలకురాలు డాక్టర్ నాగరత్న తెలిపా రు. కొమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఆయా జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసినట్లు– తెలిపారు. ఆదిలాబాద్, నిజామాబాద్, జగిత్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయన్నారు. వీటికి ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసినట్లు– చెప్పారు.

# అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు పేదలకు చేరాలి

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా మంత్రులు పొంగులేటి తదితరులు మాట్లాడుతూ ప్రజాపాలనలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో ఈ ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిందని,క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్లు, అధికారులు ముఖ్య పాత్ర పోషించాలని, పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న ఎన్నో పథకాల ఫలితాలను వారికి అందే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, దానికగుణంగా కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి ఆదేశాలకనుగుణం సాంఘిక, బిసి, మైనారిటీ– సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, హాస్టళ్లలో నిర్వాహణపై ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి వారంలో ఒక్కరోజు అధికారులందరూ ఆ హాస్టళ్లలో బస చేయాలని కలెక్టర్లను మంత్రులు ఆదేశించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లకు వీటి నిర్వాహణపై పలు సూచనలు చేశారు. పెంచిన డైట్ ఛార్జీలకు అనుగుణంగా నాణ్యమైన భోజన వసతి కల్పించాలని ఆదేశించారు. హాస్టళ్లలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు కల్పించాలని, వారి నుంచి ఎలాంటి ఫిర్యాదులు రావొద్దని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రులు శ్రీ పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమారులు జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. హాస్టళ్ల ప్రాంగణాల్లో పచ్చదనం పరిశుభ్రతల్లో భాగంగా శానిటేషన్‌ను చేపట్టాలని, అన్ని జిల్లాల్లో ఎగ్ టెండర్స్ ప్రక్రియను త్వరలో పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో నెలకోసారి పేరెంట్స్ కమిటీ మీటింగ్‌లను ఏర్పాటు– చేయాలని సూచించారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా 200 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేశారని, ఈ సందర్భంగా 97 బస్సు డిపోలు, 321 బస్ స్టేషన్లలో వేడుకలను నిర్వహించాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వ లక్ష్యాల మేరకు అర్హు÷నై ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌరసంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇళ్ల నిర్మాణంలో ఇసుక కొరత లేకుండా కలెక్టర్లు తగు చర్యలు తీసుకోవాలని, ఇసుక రవాణాలో లబ్ధిదారుడినికి ఉచితంగా అందజేయాలని, ఇసుక రవాణా విషయంలో లబ్ధిదారునికి ఎలాంటి భారం కలుగకుండా చూడాలని కలెక్టర్లను మంత్రి ఆదేశించారు. ప్రతి వారం దీనిపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రగతిని సమీక్షిస్తానని మంత్రి తెలిపారు. భూభారతిలో నమ్మో÷నై దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్లను ఆదేశించారు. నిబంధనలకు అనుగుణంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయిలో విరివిగా మొక్కలు నాటాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ముఖ్యకార్యదర్శులు నదీమ్, ఎన్. శ్రీధర్, దానకిషోర్, నవీన్‌మిట్టల్, యోగితారాణా, క్రిస్టినా చొంగ్తూ, కార్యదర్శులు లోకేశ్‌కుమార్, జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్, విపి గౌతమ్, పిసిసిఎఫ్ సువర్ణ, ఇ.శ్రీధర్, సృజన, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై వెనకడుగు లేదు

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. కులగణన అవసరం లేదని భాజపా మొదట మాట్లాడింది. తెలంగాణ ప్రభుత్వం, రాహుల్ గాంధీ ఒత్తిడితో జనగణనలో కులగణన చేరుస్తామని ప్రధాని మోదీ ప్రకటించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉంది. ఈ బిల్లుకు పార్లమెంట్‌లో అన్ని పార్టీల మద్దతు కూడగట్టే ప్రయత్నం చేస్తాం. కులగణనను క్యాబినెట్‌లో, శాసనసభలో ప్రవేశపెట్టి ఆమోదించాం. అసెంబ్లీలో మద్దతు తెలిపిన పార్టీలు పార్లమెంట్‌లోనూ మద్దతు తెలపాలి. ఆర్డినెన్స్ గవర్నర్ ఆమోదం పొందగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై ముందుకెళ్తాం అని అన్నారు. రాష్ట్రంలో నిర్వహించిన కులగణన ఆధారంగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని నిర్ణయించామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. గవర్నర్ ఆర్డినెన్స్ జారీ చేయగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై ముందకెళ్తామని స్పష్టం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లుకు అసెంబ్లీలో కొన్ని పార్టీలు మద్దతు ఇచ్చాయని, అసెంబ్లీలో మద్దతు తెలిపిన పార్టీలు పార్లమెంట్లో కూడా పోరాటం చేయాలని కోరారు. ఈ బిల్లు త్వరగా ఆమోదం పొందే ప్రయత్నాలు చేస్తున్నామని వివరించారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కుల గణన చేపడతామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని.. ఆయన చెప్పిన మాట ప్రకారమే రాష్ట్రంలో అధికారంలోకి రాగానే కుల గణన నిర్వహించామని గుర్తు చేశారు. జాతీయ స్థాయిలో కులగణన అంశం తెరపైకి రావడంలో తెలంగాణ రాష్ట్రానిది కీలక పాత్ర అని పేర్కొన్నారు. తెలంగాణలో కులగణన చేసిన తర్వాతే దీనిపై దేశవ్యాప్తంగా చర్చ మొదలైందన్నారు. కులగణన సర్వేను చాలా పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించామని అందుకే తెలంగాణను చూసి కేంద్ర ప్రభుత్వం కూడా కుల గణన చేస్తామని ప్రకటించిందన్నారు. తెలంగాణ జరిగిన విధానమే రేపు దేశవ్యాప్తంగా అమలు కానుందన్నారు. కేంద్ర ప్రభుత్వం కులగణన, జనగణన చేయడానికి ఇంకా చాలా సమయం ఉందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై ఏవైనా న్యాయపరమైన సమస్యలు వస్తే ఎదుర్కొవడానికి కూడా సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.తెలంగాణ ప్రభుత్వం చేసిన కులగణన సర్వే దేశానికి మార్గదర్శకంగా నిలుస్తోందని ఆశాభావం వ్యక్తం చేశారు.భారత రాష్ట్ర సమితి ప్రజలను మభ్యపెట్టింది. అందరూ అలాగే చేస్తారని ఆ పార్టీ నేతలు అనుకుంటున్నారేమో. కులగణన సర్వేను చాలా పకడ్బందీగా, పారదర్శకంగా చేపట్టాం. అందుకే తెలంగాణను చూసి కేంద్రం కూడా కులగణనను ప్రకటించిందని భట్టి అన్నారు. రాష్ట్ర భాజపా అధ్యక్షుడు రామచందర్‌రావుకు బీసీలంటే చిన్నచూపు ఉన్నట్లుంది. ఆయన పంపిన లీగల్ నోటీసులకు ఎలా సమాధానం చెప్పాలో నాకు తెలుసు. నోటీ–సులకు భయపడేది లేదని కౌంటర్ ఇచ్చారు. నోటీసులు అందిన తరువాత ఏవిధంగా సమాధానం చెప్పాలో తనకు తెలుసన్నారు. రామచందర్ రావుకి దళితులన్నా బడుగు బహీన వర్గాలన్నా చిన్న చూపని విమర్శించారు. రోహిత్ వేముల ఆత్మహత్య చేసుకోవడానికి రామచందర్ రావు కూడా కారణమంటూ ఇటీవల భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. రివార్డుగా బీజేపీ అధిష్టానం ఆయనకు తెలంగాణ చీఫ్ పదవి ఇచ్చిందని ఆరోపించారు. రామచందర్ రావుకు తెలంగాణ చీప్ పదవి ఇవ్వడంపై బీజేపీ అధిష్టానం ఒకసారి పునరాలోచించాలని భట్టి అన్నారు. భట్టి వ్యాఖ్యలను తప్పుబట్టిన రామచందర్ రావు తన న్యాయవాదితో లీగల్ నోటీ–సులు పంపించారు. మూడు రోజుల్లో బేషరతుగా క్షమాపణ చెప్పాలని.. లేకపోతే రూ.25 కోట్ల పరువు నష్టం దావా వేస్తానని రామచందర్ రావు నోటీసుల్లో హెచ్చరించారు. దీనిపై క్రిమినల్ కేసులు ఎదుర్కోవాల్సి ఉంటుందని సూచించారు.

# బీసీలను మోసం చేయడమే కాంగ్రెస్ అసలు వైఖరి : బీఆర్ఎస్ పార్టీ

**హైదరాబాద్,జూలై 22 (పిసిడబ్ల్యూన్యూస్):** స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ మొదలుకొని బీసీ డిక్లరేషన్ వరకు అడుగడుగునా బీసీలను మోసం చేయడమే కాంగ్రెస్ అసలు వైఖరి అని బీఆర్ఎస్ పార్టీ ధ్వజమెత్తింది. అందుబాటులో ఉన్న బీసీ నేతలతో కేటీఆర్ సమావేశమై బీసీలకు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మోసంపై చర్చించారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీ మొదటి నుండి మోసపూరిత వైఖరినే అనుసరిస్తుందని బీఆర్ఎస్ పార్టీ అభిప్రాయపడింది. కులగణన నుండి ప్రారంభించి, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువస్తున్న ఆర్డినెన్స్ వరకు అన్ని స్థాయిల్లోనూ బీసీలను మోసం చేయడమే కాంగ్రెస్ అసలైన లక్ష్యంగా ఉందని విమర్శించింది.బోనాల పండుగ సందర్భంగా మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఇంట్లో అందుబాటులో ఉన్న బీసీ ప్రజాప్రతినిధులతో జరిగిన సమావేశంలో బీసీల పట్ల కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ద్రోహ పూరిత కార్యక్రమాలపైన కేటీఆర్ విస్తృతంగా చర్చించారు. కాంగ్రెస్ పార్టీ కేవలం బీసీలను మోసం



చేయాలన్న దురుద్దేశంతోనే స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల కల్పన అంశంలో, ప్రతి సందర్భంలో చిత్తశుద్ధి లేకుండా వ్యవహరించిందని బీసీ నేతలు ఈ సమావేశంలో అభిప్రాయపడ్డారు.తాము తీసుకువచ్చిన చట్టం ఆమోదం పొందదని తెలిసినా, మరోసారి ఆర్డినెన్స్ పేరుతో కొత్త నాటకానికి కాంగ్రెస్ ప్రభుత్వం పాల్పడుతోందని వారు పేర్కొన్నారు. కులగణన జీవో నుండి గణన ప్రక్రియ వరకు బీసీల సంఖ్యను తగ్గించి చూపడంలో కాంగ్రెస్ దురుద్దేశం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. బీసీ డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ ఇచ్చిన ఒక్క హామీని కూడా అమలు చేయకుండా బీసీలకు తీవ్రమైన అన్యాయం చేస్తుందన్నారు.స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలన్న అంశంలో కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి చిత్తశుద్ధి లేకుండా వ్యవహరించిందన్నారు. తాము చేపట్టిన ప్రతీ ప్రక్రియలో ఉన్న లోపాలు, లొసుగులు ముందే తెలిసినా, బీసీలను మోసం చేయాలన్న దురాలోచనతో ఇప్పుడు కోర్టుల పేరుతో, చట్టపరమైన నిబంధనలు చూపిస్తూ తప్పించుకోవడానికి కాంగ్రెస్ రంగం సిద్ధం చేస్తున్నదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన కులగణన మరింత శాస్త్రీయంగా జరగాలని చెప్పే కాంగ్రెస్ పార్టీ.. అత్యంత లోపభూయిష్టంగా దురుద్దేశపూర్వకంగా నిర్వహించిన కులగణన సర్వేను జాతీయ రోల్ మోడల్‌గా చెప్పడం ద్వారా తెలంగాణ ప్రజలను మోసం చేయడమే కాకుండా, జాతీయ వేదికలపై అబద్ధాలు చెబుతున్నదని నేతలు మండిపడ్డారు. ఒకవైపు 42 శాతం రిజర్వేషన్ల అంశంలో బీసీలను మోసం చేస్తూనే.. బీసీ డిక్లరేషన్ పేరుతో ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా కాంగ్రెస్ సర్కారు అమలు చేయకుండా బీసీలను మభ్యపెడుతుందని బీసీ నేతలు అభిప్రాయపడ్డారు. అంతేకాకుండా, గత బీఆర్ఎస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల కోసం ప్రారంభించిన పథకాలను రద్దు చేసి కొత్త పథకాలు ప్రారంభించకపోవడం ముమ్మాటికీ కాంగ్రెస్ పార్టీ వారికి చేస్తున్న ద్రోహమే అన్నారు.

# బీహార్ ఎన్నికల జాబితాలో 51 లక్షల పేర్లు తొలగింపు

## ఎన్నికల సంఘం ప్రకటన విడుదల

**పాట్నా,జూలై 22 (పిసిడబ్ల్యూన్యూస్):** బిహార్ ఎన్నికల జాబితా నుంచి 51 లక్షల పేర్లు తొలగించినట్టు ఎన్నికల కమిషన్ మంగళవారంనాడు ప్రకటించింది. ఓటర్లు మరణించడం, వలస వెళ్లడం ఇందుకు కారణాలుగా తెలిపింది. ముసాయిదా ఎన్నికల జాబితాలో అర్హులైన ఓటర్లను చేరుస్తామని హామీ ఇచ్చింది. ఆగస్టు 1న జాబితాను అధికారికంగా ప్రకటిస్తామని ఒక ప్రకటనలో తెలిపింది.ఈ మేరకు ఎన్నికల కమిషన్ ఒక నోట్ విడుదల చేసింది.



ఇంతవరకూ నిర్వహించిన బిహార్ స్పెషల్ ఇన్టెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)లో 18 లక్షల మంది ఓటర్లు చనిపోయినట్టు– తమ దృష్టికి రాగా, 26 లక్షల మంది వివిధ నియోజకవర్గాలకు షిఫ్ట్ అయ్యారని, రెండుచోట్ల పేర్లు నమోదు చేసుకున్న వారు 7 లక్షల మంది ఉన్నారని వివరించింది. బిహార్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో రాజ్యాంగ బాధ్యతగా ఎస్ఐఆర్‌ను నిర్వహిస్తున్నామని ఈసీ తెలిండి. ఎస్ఐఆర్‌పై ఈసీ తీసుకున్న నిర్ణయం ప్రస్తుతం కోర్టు పరిశీలనలో ఉండగా, తాము చేపట్టిన ప్రక్రియ చట్టబద్ధమని, రాజ్యాంగంలోని 324వ నిబంధనకు లోబడి ఈ కార్యక్రమాన్ని చేపట్టామని ఎన్నికల కమిషన్ చెబుతోంది.

# పేదలకు రేషన్ కార్డు ఎంతో కీలకం







● అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డు మంజూరు ● రేషన్ కార్డు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుంది ● ప్రతి పథకం మహిళల పేరునే అందిస్తున్నాం ● వడ్డీ లేని రుణాలతో మహిళలు ఆర్థిక అభివృద్ధి ● ఇందిరమ్మ ఇండ్లు అర్హులందరికీ మంజూరు చేస్తాం: మంత్రి సీతక్క

**ములుగు, జూలై 22 (పిసిడబ్ల్యూన్యూస్):** రాష్ట్రంలోని ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి తెల్ల రేషన్ కార్డు అందించాలన్న ఉద్దేశంతో ప్రజా ప్రభుత్వం నూతనంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని, రేషన్ కార్డు పేద కుటుంబాలకు ఎంతో కీలకమని రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీణ అభివృద్ధి, గామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. మంగళవారం ప్రజా పాలన ప్రగతి పథంలో భాగంగా ఎస్ఎస్ తాడ్వాయి, ఏటూర్ నాగారం, కన్నాయి గూడెం, మంగపేట మండల కేంద్రాల్లో జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్ జీ, ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్ లతో కలిసి మంత్రి సీతక్క నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంలలో మంత్రి సీతక్క మాట్లాడుతూ తాడ్వాయి మండలంలో 6 వందల నూతన రేషన్ కార్డులను అందించడమే కాకుండా మరో పదకొండు వందల కార్డులను మార్పిడి చేసి పంపిణీ సిద్ధంగా ఉంచామని తెలిపారు. 2013 సంవత్సరంలో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రతి ఒక్కరికి కడుపునిండా తిండి పెట్టాలనే ఉద్దేశంతో ఆహార భద్రత చట్టం తీసుకురావడం జరిగిందని, గతంలో దొడ్డు బియ్యం పంపిణీ చేయడం వల్ల నిరుపేదలు కడుపునిండా తిండి తినలేక పోవడానికి గ్రహించి నేటి ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టారని అన్నారు. మన రాష్ట్రంలో పండించిన సన్న వడ్లకు 5 వందల రూపాయల బోనస్ ఇవ్వడమే కాకుండా ఇక్కడ పండించిన సన్నబియ్యాన్ని ధనవంతుడు తింటున్న విధంగానే పేదలు తినాలన్న ఉద్దేశంతో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని వివరించారు. ఇందిరమ్మ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అన్ని పథకాలను మహిళల పేరున్నే అందిస్తున్నామని, వడ్డీ లేని రుణాలతో మహిళలు ఆర్థికంగా ఎంతగానో అభివృద్ధి చెందుతున్నారని తెలిపారు. గతంలో ప్రైవేటు రంగాలలో రుణాలు పొందిన మహిళలు వడ్డీల పై వడ్డీలు కట్టి ఆర్థికంగా నష్టపోయారని, అలాంటి ఇబ్బందులు కలగకుండా ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి మహిళలకు రుణాలు ఇవ్వడానికి ముందస్తు చర్యలు తీసుకుంటున్నారని వివరించారు. మండలంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కానీ నిరుపేదల ఆందోళన చెందవద్దని, దశలవారీగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు. మహిళల ఆర్థిక స్వలంబం కోసం ఇప్పటికే ఆర్టీసీ బస్సులను అందజేయడంతో పాటు లోన్ బీమా పథకం, ప్రమాద బీమా పథకం ఏర్పాట్లు, కొత్త సంఘాల ప్రారంభం, స్త్రీ నిధి రుణాలు అందజేయడం, మైక్రో ఎంటర్ప్రైజెస్, పాడి గేదెల పెంపకం, పెరటి కోళ్ల పెంపకం, పౌల్ట్రీ మదర్ యూనిట్, సంచార చేపల విక్రయ కేంద్రం, వ్యవసాయ అనుబంధ జీవనోపాధి కల్పన కోసం, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ లో ఏర్పాటు, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాట్లు తదితర కార్యక్రమాలను మహిళా సంఘాల చే నిర్వహించడం జరుగుతుందని వివరించారు. గతంలో ఎన్నడు లేని విధంగా మహిళలు అన్ని రంగాలలో ఆర్థిక అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చత తో ఉందని మంత్రి తెలిపారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ వంటి వివిధ వ్యాపారాలు చేయడం వల్ల నెలకు మహిళలకు అదనపు ఆదాయం లభిస్తుందని అన్నారు. బ్యాంకులు నేడు మహిళా సంఘాలకు క్యా కట్టి రుణాలు అందిస్తున్నారని మంత్రి తెలిపారు. మహిళా సంఘాల్లో ఉన్న సభ్యులు ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షల రూపాయల అందిస్తున్నామని అన్నారు. మహిళ సభ్యులు సాధారణంగా మరణిస్తే 2 లక్షల రూపాయల వరకు లోన్ బీమా అమలు అవుతుందని అన్నారు. 60 సంవత్సరాల నిండిన వారిని కూడా మహిళా సంఘాలలో చేర్చాలని, 15 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళ సంఘంలో ఉండేలా చూడాలని అన్నారు. మహిళా సంఘం సామాజిక భరోసాగా పని చేయాలని అన్నారు. మహిళలను కోటీశ్వరులు చేయాలనే లక్ష్యంతో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని అన్నారు. మహిళల చేతిలో డబ్బులు ఉండాలని లక్ష్యంతో ఇందిరమ్మ ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు. పేద కుటుంబాలకు రాష్ట్రంలో సన్న బియ్యం రేషన్ కార్డు ద్వారా సరఫరా చేస్తున్నామని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. ఆర్థికంగా అనేక కష్టాలు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే ఆ కుటుంబం ఎదగడానికి దోరపడుతుందని ప్రతి మహిళ ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి షా ఫైజల్ హుస్సేనీ, డి ఎం డి సి ఎస్ ఓ రాంపతి, డి సి ఓ సర్దార్ సింగ్, మండల ప్రత్యేక అధికారులు, మండల అధికారులు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన

# రాష్ట్ర మంత్రి కొండా సురేఖ




**వరంగల్, జూలై 22(పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఇటీవల బాధితులను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న కుటుంబాలను నేనున్నానంటూ పరామర్శించిన రాష్ట్ర మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ. 42వ డివిజన్లోని కొండమీది రాజన్ బాబు తల్లి ఇటీవల మరణించగా వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కరీమాబాద్ లో వార్త రిపోర్టర్ శ్యాంసుందర్ సతీమణి ఇటీవల మరణించగా వారి నివాసానికి వెళ్లి వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. తూర్పు కోటలో నలివెల హనుమంతు ఇటీవల మరణించగా ఈరోజు వెళ్లి వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారుఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, కొండ అభిమానులు, సోషల్ మీడియా మిత్రులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో గ్రంథాలయ భవనం ప్రారంభం

● మంత్రి సీతక్క చేతుల మీదుగా ప్రారంభోత్సవం





**ములుగు, జూలై 22 (పిసిడబ్ల్యూన్యూస్):** జిల్లా కేంద్రంలో రూ. 25 లక్షల నిధులతో నిర్మించిన నూతన జిల్లా గ్రంథాలయ భవనాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క మంగళవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా లైబ్రరీ భవనంలో రూ. 16.50 లక్షల వ్యయంతో పూర్తయిన గ్రౌండ్ లెవెలింగ్, కొత్తగా నిర్మించిన టాయిలెట్ బ్లాక్, కాంపౌండ్ వాల్ వంటి వసతులను కూడా మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం.డి. రియాజ్, అదనపు కలెక్టర్ (రెవిన్యూ) సి. హెచ్. మహేందర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, "గ్రంథాలయాలు జ్ఞానప్రబోధక కేంద్రాలుగా మారాలని, పల్లెపల్లెకు వనరులతో కూడిన లైబ్రరీలు అందుబాటులోకి తేవాలన్నదే ప్రభుత్వ లక్ష్యం" అని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలలో విద్యాభివృద్ధికి, యువతలో చదవుదల పెంపొందించడానికి లైబ్రరీలు కీలకంగా నిలుస్తాయని తెలిపారు.

# సమన్వయంలో పనిచేసి రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీ మీట్‌ను విజయవంతం చేద్దాం

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**




**హన్మకొండ జులై 22(పిసిడబ్ల్యూ న్యూస్):** అధికారులందరు సమన్వయంతో పనిచేసి రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీ మీట్‌ను విజయవంతం చేద్దామని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు పిలుపునిచ్చారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ అధ్వర్యంలో మామూనూర్ పిటిసి వేదికగా త్వరలో జగరబోయే రెండవ రాష్ట్రస్థాయి పోలీస్ డ్యూటీ మీట్ నిర్వహణపై డ్యూటీ మీట్ పరిశీలన బృందంతో సభ్యులు, కమిషనరేట్ చెందిన పోలీస్ అధికారులతో వరంగల్ పోలీస్ కమిషనర్ మంగళవారం మామూనూర్ పిటిసిలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ముందుగా డ్యూటీ మీట్ పరిశీలకులు, పోలీస్ అధికారులతో కలసి పోటీలు నిర్వహిస్తున్న పిటిసిలో విభాగాల వారిగా పోటీలు నిర్వహించే ప్రదేశాలు ఆలాగే పోటీలకు రాష్ట్రం నలుమూలల నుండి పోలీస్ అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో వస్తువుండడంతో వీరికి అవసరమైన మౌలిక సదుపాయల ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం జరిగిన అధికారులతో నిర్వహించిన సమావేశంలో ప్రధానంగా ఈ పోటీలకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ అతిధ్యం ఇస్తుండడంతో పోటీల నిర్వహణకై డిసిపిలు, ఎసిపిలు స్థాయి అధికారులతో ప్రత్యేక కమిటీలను నియమించడం తో పాటు, వారు నిర్వర్తించాల్సింన కార్యకలపాలపై సంబంధిత కమిటీ ఇంచార్జ్ అధికారుల పాత్రపై పోలీస్ కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఈ పోటీలకు సజావుగా నిర్వహించేందుకుగాను చేయాల్సిన ఏర్పాట్లపై న్యాయ నిర్ణేతలు, పరిశీలన నిపుణులు పోలీస్ కమిషనర్‌కు పలు సూచనలు చేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్రంలో రెండవ అతి పెద్దనగరమైన వరంగల్ నగరంలో రెండవ డ్యూటీ మీట్ నిర్వహిస్తుండడంతో ఆనందంగా వుందని. ఈ పోటీల నిర్వహణకు నియమించిన కమిటీ సభ్యులు వారికి అప్పగించిన విధులను విజయవంతంగా పూర్తి చేయాలని, ఈ పోటీలకు సంబంధించి ఎలాంటి అనుమానాలు వున్నా తన దృష్టికి తీసుకరావాలని, పోటీలకు వచ్చే వారికి ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా అధికారులు ముందస్తూ ప్రణాళికతో పనిచేయాల్సి వుంటుందని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డిసిపిలు అంకిత్ కుమార్, షేక్ సలీమా, రాజమహేంద్ర నాయక్, పిటిసి ప్రిన్సిపాల్ పూజ, సి.ఐ.డి ఎస్.పి రాంరెడ్డి, కమాండెంట్ రామకృష్ణ, అదనపు డిసిపిలు రవి, సురేష్‌కుమార్, శ్రీనివాస్, ప్రభాకర్ రావుతో పాటు, వరంగల్ పోలీస్ కమిషనరేట్, సిఐడి, రాష్ట్ర సెక్యూరిటీ విభాగంకు చెందిన ఎసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వర్షాలు, పిడుగుపాటుపై అప్రమత్తంగా ఉండండి

● ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ దివాకర సూచన



**ములుగు, జూలై 22 (పిసిడబ్ల్యూన్యూస్):** జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల్లో నివసించే వారు అత్యంత జాగ్రత్తలు పాటించాలని ఆయన హెచ్చరించారు. వర్షాలతోపాటు కారుమబ్బులు, ఉరుములు, మెరుపులు ఏర్పడే అవకాశముందని, ఈ తరహాలో పిడుగుపాటుకు గురవుతూ పశువులు, ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారన్న విషయాన్ని కలెక్టర్ గుర్తు చేశారు. పిడుగుపాటుకు గురికాక ఉండాలంటే తీసుకోవాల్సిన జాగ్రత్తలుఉరుములు, మెరుపులు ఉన్న సమయంలో బహిరంగ ప్రదేశాల్లో ఉండకూడదుచెట్ల కింద, విద్యుత్ స్తంభాల దగ్గర నిలబడవద్దులోహపు వస్తువులను చేతిలో పెట్టుకోకూడదునీటిలో ఉండకూడదు వాగులు, చెరువులు, నదుల్లోకి వెళ్లరాదుభూమిపై వేళ్లమీద కూర్చోవాలి పిడుగు ప్రభావం తగ్గుతుందిముడుచుకుని, తలపై చేతులు పెట్టుకుని కూర్చోవాలిల్యాండ్ ఫోన్ వాడకూడదు. ఇంట్లో ఉంటే సెల్‌ఫోన్ వాడొచ్చుఇంట్లోని అన్ని ఎలక్ట్రిక్ కనెక్షన్లు స్విచ్ బోర్డ్ నుండి తీయాలిషవర్ స్నానం, గిన్నెలు కడగడం, నీటి వినియోగం తాత్కాలికంగా నివారించాలితలుపులు, కిటికీల వద్ద నిలబడకుండా మూసివేయాలి**ప్రమాదానికి గురయ్యే వర్గాలు:**వ్యవసాయ క్షేత్రాల్లో పనిచేసే రైతులు, నిర్మాణ కార్మికులు, నీటి గొట్టాలు బిగించే పనుల్లో ఉన్నవారు, విద్యుత్ స్తంభాల వద్ద పనిచేసే సిబ్బంది, వాహనదారులు, పాదచారులు పిడుగుల బారిన పడే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఏవైనా సందేహాల నివృత్తికోసం, సలహాలు, సూచనల కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1800-425-7109 కు సంప్రదించాలని కలెక్టర్ దివాకర టి.ఎస్. ప్రజలను కోరారు.

# ప్రజలకు అందుబాటులో సర్కార్ వైద్యం...

## - వచ్చే జూలై నాటికి అందుబాటులో 50 పడకల ఆస్పత్రి: ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి...









**ఇల్లంతాకుంట,జూలై22(పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రజలకు అందుబాటులో సర్కార్ వైద్యాన్ని ఉంచాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ విధానమని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఇల్లంతకుంట మండల కేంద్రంలో 12 కోట్లతో చేపట్టిన 50 పడకల ఆస్పత్రి నిర్మాణానికి ఆయన భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు 50 పడకల ఆస్పత్రి కోసం లేశమాత్రపు కృషి జరగలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలు వైద్యపరంగా ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని 50 పడకల ఆస్పత్రి కోసం గట్టి కృషి చేశామన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేంద్రానికి ఇల్లంతకుంట మండలంలో దూరంగా ఉండటంతో మెరుగైన వైద్యం పొందడంలో ఈ మండల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, 50 పడకలతో ఆస్పత్రిని నిర్మిస్తే ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుందనే ఉద్దేశంతో రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ దృష్టికి తీసుకు వెళ్లినప్పుడు సానుకూలంగా స్పందించారన్నారు. ఆస్పత్రి నిర్మాణానికి 12 కోట్ల రూపాయలు, ఆస్పత్రిలో వైద్య పరికరాలు, ఇతర సౌకర్యాల కల్పనకు 5.50 లక్షలు వెరసి 17.50 కోట్ల రూపాయలు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారన్నారు. త్వరలోనే ఆర్థికపరమైన అనుమతులు పొంది నిర్మాణ పనులు వేగవంతం చేస్తామని, వచ్చే సంవత్సరం జూలై మాసంలో నూతన వైద్యశాలను ప్రజల కోసం అందుబాటులోకి తీసుకువస్తామని ఆయన స్పష్టం చేశారు.రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రితోనే ఈ వైద్యశాలకు ప్రారంభోత్సవం చేయిస్తామని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి చెప్పారు. 50 పడకల ఆస్పత్రి నిర్మాణానికి పూర్తిస్థాయిలో సహకరించిన మంత్రి దామోదర్ రాజనర్సింహకు, ఆశాఖ ఉన్నతాధికారులకు నియోజవర్గ ప్రజల పక్షాన ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. వంతెన ప్రారంభించిన ఎమ్మెల్యే,ఇల్లంతకుంట మండలం జవహరిపేట - నర్సక్కపేట గ్రామాల మధ్యలో నూతనంగా నిర్మించిన బ్రిడ్జిని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంతెన ప్రారంభంతో జవారిపేట- నర్సక్కపేట గ్రామాల మధ్య ప్రయాణ సౌకర్యం మెరుగుపడుతుందన్నారు. **887 కొత్త రేషన్ కార్డుల పంపిణీ,**ఇల్లంతకుంట మండలంలోని వివిధ గ్రామాల లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భందా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇల్లంతకుంట మండలానికి తొలి దశలో 235 కార్డులు, రెండో దశలో 652 కార్డులు వెరసి 887 కొత్త రేషన్ కార్డులు మంజూరైనట్టు వివరించారు. అంతేకాకుండా 2593 మంది పేర్లను కొత్త రేషన్ కార్డుల్లో చేర్చడం జరిగిందన్నారు. కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ నిరంతరం జరుగుతున్నందున కార్డు రాలేదని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల కాలంలో కొత్త రేషన్ కార్డులు ఇవ్వకుండా ప్రజలను పరేషాన్ చేశారన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాకనే కొత్త రేషన్ కార్డులను ఇస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి వివరించారు. **సిలిండర్ల పంపిణీ:**ఇల్లంతకుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం కింద వంట గ్యాస్ సిలిండర్లను మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకటేశ్వర్లు, డీఆర్డీవో శేషాద్రి, ఇల్లంతకుంట తహసీల్దార్ ఎంఏ ఫారుఖ్, మండల అభివృద్ధి అధికారి వై.శశికళ, ఐకేపీ ఏపీఎం కట్ట వాణిశ్రీ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మండల పరిషత్ మాజీ అధ్యక్షులు ఊట్కూరి వెంకటరమణారెడ్డి, గుడిసె అయిలయ్య యాదవ్, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్యోతి, పార్టీ నాయకులు ఐరెడ్డి మహేందర్ రెడ్డి, పసుల వెంకటి, పాశం రాజేందర్ రెడ్డి, ఎనగందుల ప్రసాద్, చిట్టి ఆనంద్ రెడ్డి, మాతంగి అనిల్, ఆకుల సత్యం, టీ.వీరేశం, యాదవ రెడ్డి, పల్లె రాజశేఖర్, తీగల పుష్పలత, కె. మల్లేశం, బొల్లవేణి రామేశ్వర్లు, వంచ మల్లారెడ్డి ,ఎండీ సలీం, పల్లె కమలాకర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, సత్యారెడ్డి, కె.నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాల్లో ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీపీలు ఊట్కూరి వెంకట రమణారెడ్డి, గుడిసె అయిలయ్య యాదవ్, సింగిల్ విండో మాజీ చైర్మన్ ఐరెడ్డి మహేందర్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జ్యోతి, పార్టీ నాయకులు పసుల వెంకటి, ఎలగందుల ప్రసాద్, మాతంగి అనిల్, చిట్టి ఆనంద్ రెడ్డి, ఆకుల సత్యం,యాదవ రెడ్డి, పల్లె రాజశేఖర్, తీగల పుష్పలత, కె. మల్లేశంలు పాల్గొన్నారు. బొల్లవేణి రామేశ్వర్లు, వంచ మల్లారెడ్డి ,ఎండీ సలీం, పల్లె కమలాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదుదారులతో మర్యాదగా ఉండాలి

## - హుజూరాబాద్ పోలీసులకు అడిషనల్ డీసీపీ ఆదేశం







**హుజురాబాద్,జూలై22(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు అడిషనల్ డీసీపీ భీంరావు మంగళ వారం హుజురాబాద్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో ఉన్న వాహనాలు, ఇతర ప్రాపర్టీ, మరియు రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించిన ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం పోలీస్ సిబ్బందితో మాట్లాడుతూ, ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరించి వారికి న్యాయం జరిగేలా చూడాలని సూచించారు. అలాగే, అనుమానితులు, రౌడీషీటర్లపై నిఘా ఉంచాలని ఆదేశించారు.ఈ తనిఖీలో హుజురాబాద్ సీఐ కరుణాకర్ , హుజురాబాద్ రూరల్ సీఐ పులి వెంకట , సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ యూనస్ అహ్మద్ అలీ , డి. రాధా కిషన్ మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెంపొందించండి

## - మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్





**హన్మకొండ జులై 22(పిసిడబ్ల్యూ న్యూస్):**స్థానిక ఎంపీడీవో సమావేశ గదిలో హసన్ పర్తి మండలం పాఠశాల కు చెందిన ప్రధానోపాధ్యాయుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేలా కృషి చేయాలని, విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలను ఎఫ్ఎల్ఎన్ మిషన్ ద్వారా సాధించాలని, తరగతి గదిలో విద్యార్థులను ఆకర్షించేలా విద్యాబోధన జరగాలని పాఠ్యప్రణాళిక మరియు టి ఎల్ ఎం ద్వారా పాఠ్యాంశాలు బోధించాలని, మధ్యాహ్న భోజనానికి సంబంధించిన మెనూ ప్రతి పాఠశాలలో అమలు చేయాలని, ఆన్లైన్ డాటాను ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని సూచించారు. విద్యార్థుల సంఖ్య ను పెంచిన ప్రధానోపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పుల్ల సంపత్, రమాదేవి, రవి కుమార్, ప్రధానోపాధ్యాయులు, ఎమ్మార్సీ సిబ్బందిలు పాల్గొన్నారు.

# విద్యార్థినీ విద్యార్థులకు సైకిల్ పంపిణీ చేసిన బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...











**వీణవంక,జూలై22(పీసీడబ్ల్యూ న్యూస్):** మోదీ కానుకగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదినం సందర్భంగా 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు అందిస్తున్న సైకిళ్ల పంపిణీ కార్యక్రమం మంగళవారం రోజున హుజురాబాద్ నియోజకవర్గం లో వీణవంక మండలాల్లోజరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, ఆయా మండల విద్యాధికారి శోభారాణి , బిజెపి మండల అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్ తో కలిసి విద్యార్థిని విద్యార్థులకు సైకిలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గంగా డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంటు పరిధిలోనీప్రభుత్వ పాఠశాలలో పదవతరగతి చదువుతున్న దాదాపు 20వేల విద్యార్థిని విద్యార్థులందరికీ కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ సైకిళ్లను అందించడం గొప్ప విషయమన్నారు. దీంతో ప్రభుత్వ పాఠశాల లో 10వ తరగతి చదువుకునే విద్యార్థిని విద్యార్థుల ప్రయాణ, రవాణా కష్టాలు అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థినీ విద్యార్థుల ప్రయాణ రవాణా కష్టాల గురించి రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్రెడ్డి జిల్లా కార్యదర్శి నరసింహ రాజు జిల్లా కార్యవర్గ సభ్యులుగొట్టుముక్కల సంపత్ రావు మాజీ మండలాధ్యక్షుడు రాజిరెడ్డి గొడుగు వినోద్ లింగారెడ్డి ముత్యాల రవీందర్ భాస్కర్ మడికొండ వెంకటేష్ ఉడుత కుమార్ నాగరాజు శ్రీనివాస్ వెంకట్ రెడ్డి రాజిరెడ్డి నాని శ్రీనివాస్ యాదగిరి కార్యకర్తలు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన చేసిన సుడా చైర్మన్...





**కరీంనగర్,జూలై22(పీసీడబ్ల్యూ న్యూస్):** అనారోగ్యంతో వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన అర్హులైన వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆదుకుంటున్నామని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.సుడా కార్యాలయంలో లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులు నరేందర్ రెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి అండగా నిలుస్తుందని రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమంతో పాటు వివిధ పథకాల ద్వారా ప్రజలకు లబ్ధిచేకూరేవిధంగా కృషి చేస్తున్నామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.చెక్కులు పొందిన వారిలో మంద మహేందర్, సర్దార్ని దర్శన్ కౌర్,ఆస్మా సుల్తానా,మహమ్మద్ యూసుఫ్, షమీనాబేగం,గాజుల తిరుపతి తదితరులు ఉన్నారు.

# హ్యాపీ బర్త్ డే ఖర్గే జీ.. పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ హుస్సేన్...



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి,జూలై22 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గేకు కరీంనగర్ డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ హుస్సేన్ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఢిల్లీలోని రాజాజీ మార్గ్ లో ఉన్న ఆయన నివాసానికి వెళ్లి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు మల్లికార్జున ఖర్గే ఆయురారోగ్యాలతో ఉండాలని, రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత పదవుల్లో కొనసాగాలని కోరుకున్నారు. ఖర్గే ఆధ్వర్యంలో వచ్చే లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ కేంద్రంలో అధికారంలోకి వచ్చి తీరుతుందని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ప్రధాని అవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. దళిత నేతను ఏఐసీసీ అధ్యక్షుడిగా నియమించడం అంటే ఎస్సీలకు కాంగ్రెస్ పార్టీ అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నదని ఆయన తెలిపారు. బడుగు బలహీన వర్గాల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ నిరంతం అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఖర్గే ప్రజల్లో ఉంటూ పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేస్తున్నారని చెప్పారు. దీర్ఘాయుష్షుతో, ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఖర్గే మంచి విజనరి లీడర్ అని, దేశ ప్రజలకు మరింత సేవ చేసేందుకు ఆయన ఆయురారోగ్యాలతో ఉండాలని ఈ సందర్భంగా సిరాజ్ హుస్సేన్ కోరారు. ఖర్గే ను స్వయంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు.

# ఏపీ ఆర్యవైశ్య వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్‌కు సత్కారం

**హైదరాబాద్,జూలై22(పీసీడబ్ల్యూ న్యూస్):** అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు గారి స్మృతి వనంనకు 6.8 ఎకరాలు సాధించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైవ్య వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్ ను వీబీజీ ఫౌండర్ రాజు మడిపడిగె ఘనంగా సత్కరించి అభినందించారు. మంగళవారం హిమాయత్ నగర్ లోని వీబీజీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో డూండి రాకేష్ కు ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా వీబీజీ రాజు మడిపడిగె మాట్లాడుతూ దేశంలోనే ప్రప్రథమంగా భాషా ప్రయుక్త రాష్ట్రాలకు శ్రీకారం చుట్టిన గొప్ప వ్యక్తి అమరజీవి పొట్టి శ్రీరాములు అని అన్నారు. 58 రోజుల పాటు నిరహార దీక్షచేసి, రాష్ట్ర ఏర్పాటు కోసం తన ప్రాణాలను సైతం అర్పించిన మహోన్నత వ్యక్తి అమరజీవి పొట్టి శ్రీరాములు అని ఆయన అన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు స్మృతి వనం ఏర్పాటు విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, వివిధ కార్యక్రమాల పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు.



# బిసి లారా కొంచెం ఆలోచించండి....!

**• నేటివ్స్ ఫోరమ్ ఇండియా జిల్లా కార్యదర్శి సాయి కన్నా.**

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూలై 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన నలభై రెండు శాతం బి సి ల రిజిస్ట్రేషన్ లను పూర్తిస్థాయిలో వ్యతిరేకిస్తున్న పువ్వు పార్టీ రాష్ట్ర అధినేత రామచందర్ రావు. కానీ బ్రాహ్మణ వాదముతో బీసలకు న్యాయం జరుగుతుందా. EWS రిజిస్ట్రేషన్ల కు రాని అడ్డు బీసీ రిజర్వేషన్ కివస్తుందా. ఆలోచించండి...!బీసీల రిజర్వేషన్లు న్యాయంగా 42% కావాలని డిమాండ్ చేస్తే సుప్రీంకోర్ట్లు అడ్డుకుందని బీజేపీ రాష్ట్ర అధినేత రామచందర్ రావు.ఎకనామికల్లీ వీకర్ సెక్షన్ EWSరిజర్వేషన్ ఎలా తీసుకొచ్చారు? ఇది సాంఘికంగా, సామాజికంగా వెనుకబడని వారికి 10% రిజర్వేషన్,అది కూడా కొత్తగా రాజ్యాంగాన్ని సవరించి తీసుకొచ్చారు. EWS రిజర్వేషన్ కొత్తగా రాజ్యాంగం సవరించి తీసుకొచ్చారు. రాజ్యాంగం సవరించడం కూడా 103వ సవరణ.అయితే బీసీ రిజర్వేషన్లు ఇప్పటికే రాజ్యాంగబద్ధమే,కానీ బిసి రిజర్వేషన్లను 9వ షెడ్యూల్లో చేర్చడంలో ఎందుకింత వెనకడుగు వేస్తున్నారు..? సుప్రీంకోర్టు EWS రిజర్వేషన్‌కి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది,కానీ బీసీల రిజర్వేషన్ విషయంలో మాత్రం అడ్డుపడుతూ లేనిపోని ఆటంకాలు సృష్టిస్తూ అడ్డమైన విధంగా ప్రశ్నిస్తారా? మిగతా కులాలకు చట్టాలు వేగంగా పనిచేస్తాయి, అదే బీసీలకైతే అడ్డంకులా? బీసీలకు



రిజర్వేషన్లు సాంఘిక వెనుకబాటుతనానికి అవశ్యకం. EWS రిజర్వేషన్‌కి మాత్రం అంత అవసరం ఉందా అన్నది పెద్ద చర్చ.అయినాకూడా సర్వం బీజేపీ తీసుకొచ్చింది! బీసీలకు మాత్రం మౌఖిక హామీలే ఇస్తుంది!ఎన్నికల ముందు BC,OBCలను పలకరించి, తర్వాత మళ్ళీ తమకు స్వార్థమైన జాతులకే లాభాలు చూపడం ఇదేనా న్యాయం.? ఇప్పుడు కాంగ్రెస్ 42% బిల్లు తెస్తే సుప్రీంకోర్టు అడ్డుకుంటుందంటున్నారు. మరి మీరు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో ప్రయత్నమయినా చేశారా? అని నేటివ్స్ ఫోరమ్ ఇండియా జిల్లా కార్యదర్శి సాయి కన్నా ఒక ప్రకటనలో కేంద్ర ప్రభుత్వం పై తీవ్రంగా ద్వజమెత్తారు.

## జూలై 29న నూతన రేషన్ కార్డుల పంపిణీ

**• పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి.**

**• అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డులు.**

**• ఇక నిరంతరంగా నూతన రేషన్ కార్డుల జారి..**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూలై 22 (పిసిడబ్ల్యూ న్యూస్):**అర్హులైన లబ్ధిదారులందరికీ ఆహార భద్రత అందించాలన్న సమున్నత లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం నూతన రేషన్ కార్డులు అందిస్తుందని.ఈ నెల 29వ తేదీన పటాన్చెరు నియోజకవర్గ పరిధిలో నూతనంగా మంజూరైన రేషన్ కార్డు లబ్ధిదారులకు జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో రేషన్ కార్డు ప్రొసీడింగ్ పత్రాలను అందజేయబోతు న్నట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.ఈ మేరకు మంగళవారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయా మండలాల తహసిల్దారులతో నూతన రేషన్ కార్డుల పంపిణీ పై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని గుమ్మడిదల,జిన్నారం,అమీన్పూర్, పటాన్చెరు, రామచంద్రపురం రెవెన్యూ మండలాల పరిధిలో నూతన రేషన్ కార్డుల కోసం 9414 దరఖాస్తులు రాగా అర్హులైన 2096 దరఖాస్తులు ఆమోదించి నూతన రేషన్ కార్డులు పంపిణీకి సిద్ధం చేశామని తెలిపారు. ప్రస్తుతం నియోజకవర్గం వ్యాప్తంగా 74,214 రేషన్ కార్డులు వినియోగంలో ఉన్నాయని తెలిపారు. నూతన రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని అర్హులైన ప్రతి ఒక్కరూ మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.రేషన్ కార్డుల ద్వారా బియ్యం పంపిణీలో ఎలాంటి అవకతవకలు లేకుండా చర్యలు తీసుకోవాలని తహసిల్దార్లను ఆదేశించారు. ఈనెల 29వ తేదీన చేపట్టనున్న నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం సంబంధించి పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆయా మండలాల తహసిల్దారులు,రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాయికోటి రాజు,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, తెల్లాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ రాములు గౌడ్,రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూలై 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని కొల్లూరు గ్లోసం హైట్స్ అపార్ట్మెంట్ నుండి రింగురోడ్డు వరకు 2 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించి తలపెట్టిన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకు స్థాపన చేసిన పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి. హాజరైన మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్, సీనియర్ నాయకులు సోమిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ అజయ్ రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.ఆషాడమాసం పరిష్కరించుకొని.సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో గల శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి దేవాలయంలో నిర్వహించిన బోనాల పండుగ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకున్న పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి. హాజరైన గూడెం మధుసూదన్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, ఆస్పత్రి సూపరింటెండెంట్ శ్రీనివాస్ రెడ్డి, వెంకటేష్, రాము,తదితరులు పాల్గొన్నారు.

## డిపిఓ నిర్లక్ష్యంపై టీజేఎస్, సీపీఐ నిరసన

**• ప్రభుత్వ భూములను కాపాడాలని డిమాండ్**



**హుజురాబాద్/శంకరపట్నం, జులై 22(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వ భూముల ఆక్రమణలపై జిల్లా పంచాయతీ అధికారి డి పి ఓ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ తెలంగాణ జన సమితి (టీజేఎస్), సీపీఐ పార్టీలు సంయుక్తంగా శంకరపట్నం మండలం అంబేద్కర్ కూడలి వద్ద డి పి ఓ దిష్టిబొమ్మను దహనం చేశారు. ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత అధికారులకు లేదా అని టీజేఎస్ జిల్లా అధ్యక్షులు మోరె గణేష్ సూటిగా ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో టీజేఎస్ మండల పార్టీ అధ్యక్షులు నెలవేణి రమేష్‌తో పాటు, సీపీఐ మండల కార్యదర్శి, జిల్లా కార్యవర్గ సభ్యులు పిట్టల సమ్మయ్య హాజర య్యారు. మొలంగూరు గ్రామ శివారులోని సర్వే నంబర్ 703లో గల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు చెందిన ప్రభుత్వ భూమిని కొందరు ఆక్రమణదారులు కబ్జా చేసి, అందులో అక్రమంగా రేకుల షెడ్లు, కొట్టములు నిర్మించారని నాయకులు ఆరోపించారు.దాదాపు ఎనిమిది నెలలుగా టీజేఎస్, ఇతర సంఘాలు ఈ ఆక్రమణలపై పోరాటాలు, ఉద్యమాలు, నిరసనలు, నిరాహార దీక్షలు, ముట్టడి కార్యక్రమాలు నిర్వహించారు. దీనికి స్పందించిన జిల్లా కలెక్టర్, డి పి ఓ, ఎమ్మార్వో లను పూర్తి విచారణ చేపట్టి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఎమ్మార్వో భౌతికంగా తనిఖీ చేసి, భూమిని పరిశీలించి హద్దులను గుర్తించారు. అయితే, జిల్లా పంచాయతీ రాజ్ శాఖ అధికారి దాదాపు 20 రోజులుగా స్పందించకుండా కాలయాపన చేస్తూ నిర్లక్ష్యం వహించారని నాయకులు మండిప డ్డారు.డి పి ఓ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ దిష్టిబొమ్మ దహనం చేసిన అనంతరం నాయకు లు మాట్లాడుతూ, అధికారులు ఇప్పటికీ స్పందించకపోతే రానున్న రోజుల్లో అన్ని పార్టీలు, సంఘాలను కలుపుకొని నిరుపేదల కోసం 100 గుడిసెలు వేసి ఇప్పిస్తామని హెచ్చరించారు.ఈ నిరసనలో రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి అరకెల్ల స్రవంతి, జిల్లా ప్రధాన కార్యదర్శి మావునూరు గణేష్, యువజన సమితి జిల్లా అధ్యక్షులు అరికెల్ల భాను, సీపీఐ నాయకులు గోదారి లక్ష్మణ్, పొనగంటి శ్రీనివాస్, రేగుల కుమార్, టీజేఎస్ జిల్లా నాయకులు చిట్యాల భాను, ములుగు శ్రీనివాస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## చొప్పదండి నియోజకవర్గం అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

**• ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



**గంగాధర, జూన్ 22(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం లోని పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రిని కోరిన ఎమ్మెల్యే నిధుల మంజూరుకు సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డిని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మంగళవారం హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా చొప్పదండి నియోజకవర్గం లోని పెండింగ్ లో ఉన్న పలు అభివృద్ధి పనులకు సంబంధించిన విషయాలను గురించి ముఖ్యమంత్రితో ఎమ్మెల్యే సత్యం చర్చించారు.ఉత్తర తెలంగాణ రాష్ట్రంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆంజనేయ స్వామి దేవాలయం అభివృద్ధికి నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రిని కోరారు.చొప్పదండి నియోజకవర్గం వరప్రదాయనిగా ఉన్న నారాయణపూర్ ప్రాజెక్టును పూర్తి చేయడానికి నిధులు మంజూరు చేయాలని కోరారు.చొప్పదండి నియోజకవర్గం లోని పెండింగ్ లో ఉన్న పలు అభివృద్ధి పనులకు సైతం నిధులు కేటాయించి సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.చొప్పదండి నియోజకవర్గం అభివృద్ధికి నిధులు కేటాయించి సహకరిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే సత్యం కు హామీ ఇచ్చారు.చొప్పదండి నియోజకవర్గం అభివృద్ధికి నిధులు కేటాయించడానికి అనుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ఘనంగా బోనాల ఉత్సవాలు

**• ముఖ్య అతిథిగా పాల్గొన్న కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్**





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూలై 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** పటాన్ చెరువు డివిజన్ పరిధిలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఆవరణలో జరిగిన ఆషాఢ మాస బోనాల ఉత్సవాలలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొ న్నారు. కార్పొరేటర్ అమ్మ వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం వీరాంజనేయ ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో చైతన్య నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండదండ సీఎంఆర్ఎఫ్

**- లక్ష 50 వేల రూపాయల ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే జిఎంఆర్**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూలై 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిది అండగా నిలుస్తోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.పటాన్చెరు మండలం లకడారం గ్రామానికి చెందిన షేక్ అబ్దుల్ రెహమాన్ గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంలో బాధపడుతున్నారు. స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. చికిత్స నిమిత్తం ఒక లక్ష 50 వేల రూపాయల ఎల్ఓసి మంజూరు అయింది.మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రెహమాన్ కుటుంబ సభ్యులకు ఎల్ఓసి అనుమతి పత్రాలను ఎమ్మెల్యే జిఎంఆర్ అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీశైలంయాదవ్,మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## అగర్వాల్ పరిశ్రమ బిఎమ్ఎస్ యూనియన్‌ను రద్దు చేసిన సభ్యులు

**• సిఐటియులో చేరిక**




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూలై 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** పటాన్చెరు పారిశ్రామిక ప్రాంతంలోని అగర్వాల్ రబ్బర్ పరిశ్రమలో ఈరోజు బిఎంఎస్ యూనియన్ రద్దు చేసిన కమిటి సభ్యులు, తదనంతరం బి ఎమ్ ఎస్ యూనియన్ ఆఫీస్ బేరర్స్,కమిటీ మెంబర్స్,అందరూ కలిసి సిఐటియు సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ మల్లేశం,కామ్రేడ్ రాజయ్య సమక్షంలో సిఐటియు యూనియన్ లో జాయిన్ అయ్యారు.బి సాయన్న,శ్రీనివాస్ జయదీప్ ,పాణి వేణుగోపాల్ రెడ్డి,లక్ష్మణ్ తదితరులకు సి ఐ టి యు సంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రెటరీ రామకృష్ణ ఘనంగా స్వాగతం పలికారు.

PCW తెలుగు దినపత్రిక

బుధవారం 23 జులై 2025

# ఈటల పెద్ద మోసగాడు: హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ధ్వజం



**హుజురాబాద్, జులై 22(పిసిడబ్ల్యూ న్యూస్):** ఈటల రాజేందర్ పెద్ద మోసగాడని, ముఖ్యమంత్రి కేసీఆర్‌తో పాటు హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలను, నమ్ముకున్న కార్యకర్తలను కూడా మోసం చేశాడని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంగళవారం హుజురాబాద్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈటెల రాజేందర్ కు కేసీఆర్‌ను విమర్శించే స్థాయి లేదని, కేసీఆర్ పెట్టిన భిక్షతోనే పదవులు పొంది ఇప్పుడు ఆయనను విమర్శించడం సిగ్గుచేటని పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. ఈటెలకు రాజకీయ భిక్ష పెట్టి రెండుసార్లు మంత్రిగా చేసిన కేసీఆర్‌ను విమర్శించడం అంటే “తిన్నింటి వాసాలు లెక్కబెట్టడమే” అవుతుందని ఆయన వ్యాఖ్యానించారు. దేవుడు లాంటి కేసీఆర్‌ను విమర్శిస్తే పుట్టగతులు ఉండవని హెచ్చరించారు. హుజురాబాద్ నియోజకవర్గంలో ఉన్నప్పుడు లేని బీసీల మీద ప్రేమ ఇప్పుడు కొత్తగా ఎలా పుట్టిందని ఈటెల రాజేందర్‌ను కౌశిక్ రెడ్డి ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీలో ఉండి పార్టీకే వెన్నుపోటు పొడిచి ముఖ్యమంత్రి కావాలనుకున్న ఈటెల ఆశలను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తిప్పికొట్టారని అన్నారు. పేద ప్రజల నెత్తుటి రక్తాన్ని పీల్చి వందల ఎకరాలు కబ్జా చేస్తే దానిని సహించని కేసీఆర్ పార్టీ నుంచి బయటకు పంపించింది నిజం కాదా అని ఆయన ప్రశ్నించారు. కొడుకు, బిడ్డ పేర్లు పక్కన రెడ్డి అని పెట్టుకున్న ఈటెల బీసీ ఎలా అవుతావని ప్రశ్నించారు. కమలాపూర్‌లో ఉన్న ఈటెల బంధువులను ఏనాడైనా హైదరాబాద్‌కు తీసుకువెళ్లి కనీసం అన్నం పెట్టారా అంటూ ధ్వజమెత్తారు. ఈటెల రాజేందర్ బీసీ ముసుగులో ఉన్న దొర అని కౌశిక్ రెడ్డి ఆరోపించారు. “గుడ్లు అమ్ముకునే స్థాయి నుంచి బంగారు గుడ్లు అమ్ముకునే స్థాయికి” ఎలా ఎదిగావని ఆయన ప్రశ్నించారు. హుజురాబాద్ గడ్డ భిక్ష పెడితే షామీర్‌పేట గడ్డ నాది అని ఎలా అంటారని నిలదీశారు. హుజురాబాద్ నియోజకవర్గంలో నాటి టీఆర్ఎస్ కార్యకర్తలను మభ్యపెట్టి తన వెంట తిప్పుకొని ఇప్పుడు షామీర్‌పేటకు వెళ్లి వారిని నట్టేట ముంచారని కౌశిక్ రెడ్డి అన్నారు. ఈటెల వెంట వెళ్లిన టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధైర్య పడాల్సిన అవసరం లేదని, టీఆర్ఎస్ తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయని స్పష్టం చేశారు. ఈటెలను నమ్ముకొని మోసపోయిన వారంతా తిరిగి వస్తే వారికి స్వాగతం పలికేందుకు తాను సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు. ఈటెల రాజేందర్ బీఆర్ఎస్ కార్యకర్తల జోలికి వచ్చి ఇబ్బందులకు గురిచేస్తే చూస్తూ ఊరుకోనని హెచ్చరించారు. ఈటెల రాజేందర్ పార్టీలో చేరక ముందే తన తండ్రి సాయినాథ్ రెడ్డి, కెప్టెన్ లక్ష్మీకాంతారావు హుజురాబాద్ నియోజకవర్గంలో అన్ని స్థానాలు గెలిపించారని కౌశిక్ రెడ్డి గుర్తు చేశారు. హుజురాబాద్ గడ్డ ఎప్పటికీ కేసీఆర్ అడ్డాగానే ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. రానున్న గ్రామ పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలలో హుజురాబాద్ నియోజకవర్గంలో ప్రతి పోటీలో బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించి తీరుతానని శపథం చేశారు. అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌తో వెళితే తనను బీజేపీలో కలుస్తానంటూ మాట్లాడటం సిగ్గుచేటని పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. ఇటీవల ఈటెల రాజేందర్ భట్టి విక్రమార్కతో ఒక ఫంక్షన్‌కు వెళ్లారని, అక్కడ దిగిన ఫోటోను తన అధికారిక ఖాతాలో పోస్ట్ చేశారని గుర్తు చేశారు. అలా అయితే ఈటెల రాజేందర్ కూడా కాంగ్రెస్‌లో చేరుతున్నారా అని ఆయన ప్రశ్నించారు. బండి సంజయ్ ట్రాప్‌లో కౌశిక్ రెడ్డి పడ్డారని ఈటెల మాట్లాడుతున్నారని, బండి సంజయ్ ట్రాప్‌లో పడింది తాను కాదని, ఈటెలనేనని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని కొన్ని గ్రామాలకు 25 వేల చొప్పున పంపి తన ఇంటి ముందు ధర్నా చేయాలని విజ్ఞప్తి చేసినప్పటికీ పట్టుమని 200 మంది కూడా వెళ్లలేదని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం ఈటెల రాజేందర్‌ను ఎప్పుడో మర్చిపోయిందని, ఇక హుజురాబాద్‌లో ఈటెల రాజేందర్‌కు ఎలాంటి మద్దతు దొరకదని విషయాన్ని మర్చిపోకూడదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని పాడి కౌశిక్ రెడ్డి ఘాటుగా డిమాండ్ చేశారు. హుజురాబాద్ నియోజకవర్గంలో దళిత బంధు రెండో విడతను వెంటనే అమలు చేయాలని, సుమారు 40,000 మంది ఇందిరమ్మ మహిళలు దరఖాస్తులు చేసుకున్నారని, వారందరికీ వెంటనే ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను హుజురాబాద్‌లో పూర్తిస్థాయిలో అమలు చేసే వరకు వదిలిపెట్టేదే లేదని ఆయన అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యనారాయణ రావు, ఎంపీపీలు రాణిసురేందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, కన్నురి సత్యనారాయణరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ గందే రాధిక శ్రీనివాస్, రాజేశ్వరరావు తక్కలపల్లి, సంగేమ్ ఐలయ్య, రంజిత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో ములుగు పోలీసుల విస్తృత వాహన తనిఖీలు





**ములుగు, జులై 22(పిసిడబ్ల్యూ న్యూస్):** రానున్న జూలై 28 నుంచి ఆగస్టు 3 వరకు మావోయిస్టు వారోత్సవాల సందర్భంగా ఏవైనా అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు జాగ్రత్తగా ములుగు పోలీసు శాఖ చర్యలు తీసుకుంటోంది. ములుగు పోలీస్ స్టేషన్ పరిధిలోని పత్తిపల్లి శివారులో విస్తృతంగా వాహన తనిఖీలు చేపట్టారు. ఎస్సై వెంకటేశ్వరరావు ఆధ్వర్య ంలో ములుగు పీస్ సిబ్బంది, సివిల్ పోలీసులు, TGSP బలగాలు కలిసి వాహనాలు తనిఖీ చేశారు. ఏజెన్సీ ప్రాంతమైన ములుగు జిల్లాలో మావోయిస్టుల ప్రభావం ఉండే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకు ని, అపరిచితులు లేదా అనుమానాస్పద వ్యక్తులు ఏమైనా ఆ ప్రాంతంలో కదలికలు జరిపితే వెంటనే గుర్తించేలా చర్యలు చేపట్టారు. వాహన తనిఖీల్లో అనుమానాస్పద వ్యక్తుల సమాచారం సేకరించడంతో పాటు వారి వ్యక్తిగత వివరాలు నమోదు చేశారు. పోలీసు శాఖ ప్రజలకు శాంతి భద్రతలు నిర్ధారించేందుకు కట్టుబడి ఉన్నదని ఎస్సై వెంకటేశ్వరరావు వెల్లడించారు. ఏదైనా అనుమానాస్పద కదలికలు కనిపిస్తే ప్రజలు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. మావోయిస్టుల వారోత్సవాల సందర్భంగా జిల్లాలో భద్రత చర్యలు మరింత బలోపేతం చేస్తామని పోలీసు అధికారులు తెలిపారు.

## రవీంద్రభారతిలో ఘనంగా దాశరథి జయంతి వేడుకలు

● ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్



**హైదరాబాద్ , జులై 22 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ప్రముఖ కవి, స్వాతంత్ర్య సమరయోధుడు డాక్టర్ దాశరథి కృష్ణమాచారి జయంతిని పురస్కరించుకుని జూలై 22వ తేదీన హైదరాబాద్‌లోని ప్రఖ్యాత సాంస్కృతిక కేంద్రమైన రవీంద్ర భారతి ప్రాంగణంలో జయంతి ఉత్సవాలు మరియు సాహితీ పురస్కారాల ప్రదానోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ“డా. దాశరథి కృష్ణమాచారి రచనలు తెలంగాణ ప్రజల చైతన్యానికి మేల్కొలుపు ఘంటికలుగా నిలిచాయి. సామాజిక న్యాయం, ప్రజల హక్కులు, స్వేచ్ఛ అనే విలువల కోసం ఆయన రచనలు నిలబడినవే కాదు, మార్గదర్శకంగా కూడా నిలిచాయి. నేటి యువత అలాంటి రచనలను అధ్యయనం చేయడం అత్యవసరం, అని పేర్కొన్నారు. అనంతరం ప్రముఖ సాహితీవేత్తలు, కళాకారులు, భాషా పరిశోధకులు పాల్గొన్నారు. వివిధ విభాగాల్లో విశిష్ట రచనలు చేసిన సాహితీవేత్తలకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున సాహితీ పురస్కారాలు డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ చేతుల మీదుగా అందించారు.

## నేడే స్పాట్ అడ్మిషన్

**చిట్యాల, జులై 22 (పీసీడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలోని కేజీబీవీ జూనియర్ కాలేజ్ నందు బుధవారం 23- 7- 2025 రోజున స్పాట్ అడ్మిషన్ నిర్వహించినట్లు కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ సుమలత తెలిపారు. 6వ తరుగతి నుండి 10వ తరుగతి వరకు సీట్లు. ఇంటర్మీడియట్ CEC గ్రూప్ 20 సీట్లు ఖాళీగా ఉన్నాయని అన్నారు ఈ అవకాశాన్ని అన్ని వర్గాల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అలాగే పూర్తి వివరాలకు సెల్ నెంబర్ 9441136322 కాల్ చేయగలరని ఎస్ ఓ సుమలత తెలిపారు

## గొర్ల కాపరుల సంఘం 3వ మహాసభ తుపాకులు ఇవ్వాలి గొర్ల రక్షణకు

**యాదాద్రి జులై 22 (పీసీడబ్ల్యూ న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా గొర్ల కాపర్ల మూడవ మహాసభలో గొర్లను కాపాడుకోవడానికి తుపాకులు ఇవ్వాలని గొర్ల కాపరుల సంఘం డిమాండ్ చేశారు.

## సంగారెడ్డిలో పాస్ పోర్ట్ సేవాకేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

● సంతకాల సేకరణలో తెలంగాణ రాష్ట్ర యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షులు.కూణ వేణు గోపాలకృష్ణ ● నవభారత్ నిర్మాణ్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు మెట్టుశ్రీధర్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూలై 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర యువజన సంఘాల సమితి ఆధ్వర్యంలో పాస్పోర్ట్ కార్యాలయాన్ని సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని సంతకాల సేకరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది,ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షులు కూన వేణుగోపాల కృష్ణ, యువజన సంఘాల నాయకుడు నవభారత్ నిర్మాణ్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు మెట్టు శ్రీధర్ వీరు ఇరువురు మాట్లాడుతూ విద్య వైద్యం ఉపాధి కోసం అనేకమంది విద్యార్థులు ప్రజలు విదేశాలకు వెళ్తుంటారని వారి సౌకర్యార్థం పాస్ పోర్ట్ సేవాకేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు,జహిరాబాద్ లో ఏర్పాటుకు కేంద్రం అనుమతించినా ఎటువంటి కార్యకలాపాలు జరగడం లేదని ప్రజలు పాస్ పోర్ట్ కోసం మెదక్ సిద్దిపేట్ హైదరాబాద్ వెళ్ళాల్సి వస్తుందని ఎన్నోఏళ్ళుగా జిల్లాకేంద్రంగా ఉన్న సంగారెడ్డి కి పాస్ పోర్టు కార్యాలయం లేకపోవడం భాదాకరమని కూన వేణు ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రానికి అధిక ఆదాయం అందిస్తున్న జిల్లాల్లో సంగారెడ్డి నాల్గవస్థానంలో ఉన్నా అభివృద్ధి,నిధుల కేటాయింపు విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తారతమ్యం చూపిస్తున్నాయన్నారు.మెట్రోరైలును కూడా సంగారెడ్డి వరకు విస్తరించాల్సిన ఆవశ్యకతను మెట్టుశ్రీధర్ గుర్తు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో దశరథ్,అన్వర్, సతీష్ గౌడ్,బస్వరాజ్,దశరథ్,రాజ్,బంటి, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా సరిపడా ఉంది.. రైతులు ఆందోళన చెంద వద్దు



● జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**హన్మకొండ జులై 22(పిసిడబ్ల్యూ న్యూస్):** జిల్లాలో సాగుచేస్తున్న పంటలకు సరిపోను యూరియా అందుబాటులో ఉందని, రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. మంగళవారం నల్లబెల్లి మండల కేంద్రం లోని వ్యవసాయ సహకార సంఘ సొసైటీను కలెక్టర్ సత్య శారద తనిఖీ చేసి యూరియా నిల్వలు, అమ్మకాలు, ధరలు, ఇతర ఎరువుల నిల్వలను పరిశీలించారు. నల్లబెల్లి మండలంలో రైతులు యూరియా కొరకు ఇబ్బందులు పడుతున్నారని పత్రికల్లో వచ్చిన కథనాల మేరకు కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా లక్ష 71 వేల 595 ఎకరాల్లో రైతులు పత్తి, మొక్కజొన్న ఇతర పంటలు వేశారని తెలిపారు. ఎకరానికి ఒక బస్తా (45 కిలో గ్రాముల) యూరియా వేయాలని శాస్త్రవేత్తలు సూచిస్తున్నారని కలెక్టర్ అన్నారు. జిల్లా రైతులకు కావాల్సిన యూరియాను అందుబాటులో ఉంచామన్నారు. రైతులు ముందస్తుగా యూరియా ను కొనుగోలు చేసి పంట పొలాల్లలో నిల్వ చేసుకుంటున్నారని, దానికోసం అందరు రైతులు ఒకేసారి రావడంతో కొంత ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. జిల్లా రైతులకు సరిపడా యూరియా ఆయా కేంద్రాలకు విడుతల వారీగా అందజేస్తున్నామని తెలిపారు. ప్రతీ నెల రైతులకు అవసరమున్నా యూరియా హకా, మార్క్ ఫేడ్ ద్వారా అందజేస్తున్నట్లు చెప్పారు. ప్రైవేట్ డీలర్ల వద్ద సైతం యూరియా ఉందని చెప్పారు. ఇప్పటి వరకు జిల్లాకు 16 వేల 865 మెట్రిక్ టన్నులు యూరియా రాగా,11వేల 171 మెట్రిక్ టన్నులు రైతులకు అందిచామని పేర్కొన్నారు. అవసరాన్ని బట్టి యూరియా తెప్పిస్తామని అన్నారు. యూరియా ను బ్లాక్ చేసినా, అధిక ధరలకు అమ్మినా చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.కలెక్టర్ వెంట డిఏఓ అనురాధ, డిసి ఓ నీరజ, ఆర్డీఓ ఉమారాణి ఏ వో రజిత తదితరులు ఉన్నారు.



# రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవు

**● దరఖాస్తుల తిరస్కారానికి సరైన కారణాలు చూపాలి ● ఆగస్టు 15 నాటికి వీలైనన్ని భూ సమస్యలు పరిష్కరించాలి ● ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో పేదవాడికి ఏసమస్య రాకూడదు ● లబ్దిదారులకు దగ్గరలోని ఉచిత ఇసుక ఇవ్వాలి ● జిల్లా కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**







**హన్మకొండ జులై 22(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ప్రజల ఆలోచనలు, ఆకాంక్షలకు అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రూపు దిద్దుకున్న భూభారతి చట్టం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి పకడ్బందీగా అమలు చేయాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్ల దేనని రాష్ట్ర రెవెన్యూ , హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ సచివాలయంలో చీఫ్ సెక్రటరీ కార్యాలయం నుంచి మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, చీఫ్ సెక్రటరీ కె. రామకృష్ణారావు తో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భూ సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన అద్భుతమైన భూ భారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసినప్పుడే దాని ఫలితాలు సామాన్యులకు అందుతాయని అన్నారు. మూడు దఫాలుగా నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించడానికి సామాన్యులను ముఖ్యంగా రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవని సస్పెండ్ చేయడానికైనా వెనుకాడబోమని హెచ్చరించారు. క్షేత్రస్థాయిలో కొంతమంది అధికారులు రైతులను ఇబ్బంది పెడుతున్నారనే సమాచారం ఉందని ఇది పునరావృతం కాకుండా చూడాలని కలెక్టర్లకు సూచించారు. రెవెన్యూ సదస్సుల్లో 8.65 లక్షల దరఖాస్తులు వచ్చాయని ఇందులో ప్రధానంగా సాదాబైనామా, సర్వేనెంబర్ మిస్సింగ్, అసైన్డ్ ల్యాండ్ అసైన్డ్ ల్యాండ్ రెగ్యులరైజేషన్, సక్సెషన్ కు సంబంధించి సుమారు 6 లక్షల దరఖాస్తులు వచ్చాయని వీటిని ఐదు విభాగాలుగా విభజించి ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలన జరిపి ఆగస్టు 15వ తేదీలోగా వీలైనన్ని సమస్యలను పరిష్కరించాలన్నారు. సాదాబైనామాల అంశం ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉందని కోర్టు తీర్పుకోసం వేచి చూడకుండా దరఖాస్తులను పరిశీలించి పరిష్కారం కోసం సిద్ధం చేసుకోవాలన్నారు. జిల్లా ల్లోని అసైన్డ్ ల్యాండ్, లబ్దిదారుల వివరాలను ఈ నెల 30వ తేదీ లోగా ప్రభుత్వానికి పంపించాలని కలెక్టర్లకు సూచించారు. దరఖాస్తుల సంఖ్యను తగ్గించుకోవడానికి ఇష్టం వచ్చిన రీతిలో తిరస్కరించ కూడదని, తిరస్కారానికి గల కారణాలను లిఖిత పూర్వకంగా దరఖాస్తు దారునికి తెలియజేయాలని సూచించారు. ఇందుకు సంబంధించి రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఈనెల 27 వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా జిపీవోలకు జె ఎన్ టి యు ఆధ్వర్యంలో లైసెన్స్ డ్ సర్వేయర్లకు పరీక్ష నిర్వహిస్తున్నామని ఇందుకు అవసరమైన ఏర్పాట్లను చేసుకొని పకడ్బందీగా పరీక్ష నిర్వహించాలన్నారు. **ఇంటి నిర్మాణంలో పేదవాడికి ఏ సమస్య రాకూడదు** పేదవాడి సొంతింటి కల ఇందిరమ్మ ఇండ్ల నిర్మణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ధరలు, చెల్లింపులు, ఇసుక, సిమ్మెంట్, స్టీల్ విషయంలో ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏ సమస్య రాకుండా చూడాలని అలాగే ధరల నియంత్రణ కమిటీ చురుగ్గా పనిచేసేలా కలెక్టర్లు నిత్యం పర్యవేక్షించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం అవసరమైన ఇసుకను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని , ఇది సరైన విధంగా లబ్దిదారులకు అందేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలన్నారు. లబ్దిదారులపై రవాణా భారం అధికంగా పడకుండా వీలైనంత దగ్గరలో ఇసుక అందేవిధంగా చూడాలన్నారు. బేస్‌మెంట్ నిర్మాణం కోసం అక్కడక్కడ అందుబాటు లో ఉన్న మట్టిని తీసుకెళ్తున్న లబ్దిదారులపై పోలీసులు కేసులు నమోదుచేయడం సరైన చర్య కాదని ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా కలెక్టర్లు, సి. పి, ఎస్పీలు చర్యలు తీసుకోవాలన్నారు. ఎల్-1, ఎల్-2, ఎల్-3 జాబితాలతో సంబంధం లేకుండా నిరుపేదలైతే ఇల్లు కేటాయించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులున్నా కూడా ప్రతి సోమవారం చెల్లింపులు జరుపుతున్నామని అయితే సాంకేతిక సమస్యలతో కొంతమంది లబ్దిదారుల ఖాతాలో డబ్బులు జమ కావడం లేదని ఇటువంటి సమస్యలను ముందుగానే గుర్తించి లబ్దిదారునికి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. 2 బిహెచ్‌కే ఇండ్లకు సంబంధించి స్పెషల్ డ్రైవ్ నిర్వహించి అర్హులైన లబ్దిదారులకు కేటాయించాలన్నారు. ఈసందర్భంగా మంత్రులు మాట్లాడుతూ ప్రజా పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ఈ ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిందని, క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్లు, అధికారులు ముఖ్య పాత్ర పోషించాలని, పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న ఎన్నో పథకాల ఫలితాలను వారికి అందే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, దానికగుణంగా కార్యాచరణ ప్రణాళికను రూపొందించు కోవాలని మంత్రులు స్పష్టం చేశారు. సంక్షేమ హాస్టళ్లలో నాణ్యమైన భోజనం సరఫరా ముఖ్యమంత్రి ఆదేశాల కనుగుణంగా సాంఘిక, బిసి, మైనారిటీ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, హాస్టళ్లలో నిర్వాహణపై ఎప్పుటికప్పుడు తనిఖీలు నిర్వహించి వారంలో ఒక్కరోజు అధికారులందరూ ఆ హాస్టళ్లలో బస చేయాలని కలెక్టర్లను మంత్రులు ఆదేశించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ కృష్ణారావు జిల్లా కలెక్టర్లకు వీటి నిర్వాహణపై పలు సూచనలు చేశారు. పెంచిన డైట్ ఛార్జీలకు అనుగుణంగా నాణ్యమైన భోజన వసతి కల్పించాలని ఆదేశించారు. హాస్టళ్లలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు కల్పించాలని, వారి నుంచి ఎలాంటి ఫిర్యాదులు రావొద్దని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమారులు జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. హాస్టళ్ల ప్రాంగణాల్లో పచ్చదనం పరిశుభ్రతల్లో భాగంగా శానిటేషన్‌ను చేపట్టాలని, అన్ని జిల్లాల్లో ఎగ్ టెండర్స్ ప్రక్రియను త్వరలో పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో నెలకోసారి పేరెంట్స్ కమిటీ మీటింగ్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా రేపటికి 200 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేశారని, ఈ సందర్భంగా 97 బస్సు డిపోలు, 321 బస్ స్టేషన్లలో వేడుకలను నిర్వహించాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ప్రగతి సాధించాలి వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా క్షేత్ర స్థాయిలో విరివిగా మొక్కలు నాటాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. ఈ కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, జి డబ్ల్యు ఎం సి కమిషనర్ చాహత్ బాచ్ పాయ్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, డిఆర్డిఓ మేన శ్రీను, డీఎంహెచ్వో అప్పయ్య, డీఈఓ వాసంతి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ సాగు పెంచేందుకు చర్యలు: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద




**హన్మకొండ జులై 22(పిసిడబ్ల్యూ న్యూస్):** జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణాన్ని మరింత పెంచేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గత మూడు సంవత్సరాల్లో 4668 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు ద్వారా 1472 మంది రైతులు లబ్ది పొందరని, 2024-25 సంవత్సరంలో 780 ఎకరాలలో ఆయిల్ పామ్ ప్లాంటేషన్ జరిగిందని, నిర్దేశిత లక్ష్యం మేరకు వెయ్యి ఎకరాలకు సాగు పెంచాలని అధికారులను ఆదేశించారు. ఆయిల్ పామ్ సాగు పురోగతిపై వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు రెగ్యులర్ మానిటరింగ్ చేయాలని అన్నారు. ఆయిల్ పామ్ సాగుకు ఆసక్తి కనబర్చే రైతుల నుంచి త్వరిత గతిన మొక్కలకు, డ్రిప్‌కు డీడీలు కట్టించాలని అన్నారు. ఆయిల్ పామ్ మొక్కలు నాటిన రైతుకు సబ్సిడీ అందేలా చూడాలని, డ్రిప్ ఇరిగేషన్ సౌకర్యం వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. యూరియా పంపిణీ ప్రణాళిక బద్ధంగా జరగాలని, కొరత సంబంధించి ఎక్కడైనా చిన్న సమస్య వచ్చిన వెంటనే సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డీహెచ్ఎస్ఓ శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, డిసి ఓ నీరజ, డిఆర్డీఓ కౌసల్యాదేవి, వ్యవసాయ, ఉద్యనవనాల శాఖల మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో పరామర్శ ..



**చిట్యాల, జులై 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల కేంద్రంలోని వెంకట్రావుపల్లి (c) గ్రామానికి చెందిన కనకం తిరుపతి గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతు ఇటీవల చనిపోయినందున వారి కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలిపి పవిత్రమైన ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ రెండు నిమిషాలు మౌనం పాటించిన చిట్యాల మండల అంబేద్కర్ యువజన సంఘం నాయకులు అనంతరం వారి కుటుంబ సభ్యులకు నగదు అందజేశారురాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య మట్లాడుతూ ఒక మంచి వ్యక్తినీ ,అంబేద్కర్ భావజాలాన్ని ముందుకు తీసుకెల్లే సంంఘ నాయకుణ్ణి కోల్పోవడం జరిగిందనీ బాధపడ్డారు. నేటి యువత తిరుపతినీ స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య అంబేద్కర్ యువజన సంఘం మండల అద్యక్షుడు జాన్నె యుగంధర్ మండల ప్రచార కార్యదర్శి కాట్కూరి రాజు నాయకులు బోట్ల ఆనందం ఘన పూర్ మండల అధ్యక్షుడు శనిగరపు రాజేందర్ నాయకులు గడ్డం సదయ్య mrps మండల మాజీ అధ్యక్షుడు దూడపాక శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు లాదల్ల బిక్షపతి ఎలుకపెల్లి రమేష్ ఎడ్ల సదానందం చిట్యాల మండల నాయకులు గుర్రం రాజ మోగిలి ఏ ఏవైఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పుల్ల సుమన్ మాజీ అధ్యక్షుడు పూల్యాల సురేష్ నాయకులు పవన్ నగేష్ కార్తీక్ రమేష్ కుమార్ సదయ్య తదితులు పాల్గొన్నారు



## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

**- మండల అధ్యక్షులు అల్లం రవీందర్**

**చిట్యాల, జులై 22 (పిసిడబ్ల్యు న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి చిట్యాల మండల కేంద్రంలోని వెంకట్రావుపల్లి(సి) గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త కనకం తిరుపతి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా బీఆర్ఎస్ పార్టీ చిట్యాల మండల అధ్యక్షులు అల్లం రవీందర్ ఆధ్వర్యంలో జమ చేసిన రూ.26 వేల నగదుతో పాటు 50 కిలోల బియ్యాన్ని మృతిని కుటుంబ సభ్యులకు అందజేశారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి పార్టీ పరంగా అండగా ఉంటామని భరోసాని ఇచ్చారు. ఈ సందర్భంగా అల్లం రవీందర్ మాట్లాడుతూ.. కనకం తిరుపతి ఒకే పార్టీలో దీర్ఘకాలికంగా పనిచేసిన నమ్మకమైన కార్యకర్త అని, తను బీఆర్ఎస్ పార్టీ సైనికుడిగా తీరని లోటు అని అన్నారు. అనంతరం నాయకులంతా కలిసి మృతుని చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్, మండల ప్రధానకార్యదర్శి ఏరుకొండ రాజేందర్ గౌడ్, టౌన్ అధ్యక్షుడు బుర్ర శ్రీధర్ గౌడ్, యూత్ మండల అధ్యక్షులు తౌటం నవీన్, సీనియర్ నాయకులు బైరంభద్రయ్య, పాంద్రాల వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్ స్టేషన్లలో మహాలక్ష్మి సంబరాల నిర్వహినకు పటిష్ట ఏర్పాట్లు

**● జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



**హన్మకొండ జులై 22(పిసిడబ్ల్యూ న్యూస్):** మహాలక్ష్మి పథకంలో భాగంగా నేడు బుధవారం వరంగల్ జిల్లాలోని టీజీ ఆర్టీసీ బస్ స్టేషన్లలో సంబరాలు ఘనంగా నిర్వహించుటకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్లో సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి సమర్థవంతంగా నిర్మించుటకు కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా సాధికారతంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో 2023 డిసెంబర్ 9వ తేదీ నుండి జిల్లాలో ఆర్టీసీలో మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం విజయవంతంగా అమలవుతుందన్నారు. బుధవారం సాయంత్రం నాలుగు గంటలకు వరంగల్ ఆర్టీసీ బస్ స్టేషన్ లో నిర్వహించే సంబరాలకు రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి ముఖ్య అతిదిగా, జిల్లా లోని ప్రజా ప్రతినిధులు హాజరవుతారని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా నర్సంపేట ఆర్టీసీ బస్ స్టేషన్లో సంబరాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు మహా లక్ష్మితో మహిళా సాధికారతపై ఎస్ ఎన్ ఎం క్లబ్ లో వ్యాస రచన పోటీలు, స్వయం సహాయక మహిళలచే రంగోలి కాంపిటీషన్ నిర్వహించి గెలుపొందిన వారికి జ్ఞాపికలు అందజేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డి ఆర్ డి ఓ కౌసల్యా దేవి, వరంగల్ వన్ డిపో మేనేజర్ అర్పితసంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బనకచర్ల కడితే తెలంగాణా ఎడారే...

**● కెయు బిఆర్ఎస్ వి ఇంచార్జ్ డా..జట్టి రాజేందర్**



**హన్మకొండ జులై 22(పిసిడబ్ల్యూ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిర్మించ తలపెట్టిన బనక చర్ల ప్రాజెక్ట్ పూర్తయితే తెలంగాణ ఎడారే అని కేయూ బీఆర్ఎస్వీ ఇంచార్జి జట్టి రాజేందర్ అన్నారు. కాకతీయ యూనివర్సిటీ ఇంగ్లీష్ మరియు ఫార్మసీ విభాగాల్లో విద్యార్థులకు బనకచర్ల ప్రాజెక్ట్ కట్టడం వల్ల తెలంగాణకు జరిగే నష్టం పై అవగాహన కల్పించారు. వరద జలాల్లో తెలంగాణ వాటా తేల్చకుండా, తెలంగాణ ప్రాజెక్ట్ లకు అనుమతులు ఇవ్వకుండా ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఒత్తిడితో కేంద్రం బనకచర్ల ప్రాజెక్ట్ కు అనుమతులు ఇచ్చే కుట్ర చేస్తుందని, చంద్రబాబు - రేవంత్ రెడ్డి ల లోపాయకారి ఒప్పందంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం కూడా ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి సహకరిస్తున్నట్లు స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు. అందులో భాగంగానే తెలంగాణ రైతాంగం తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్న కూడా రెండేళ్ల నుండి కాళేశ్వరం ప్రాజెక్టు ను ఎండ బెడుతున్నారని అన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో, నేడు గోదావరి నది జలాల్లో మన హక్కులు మనం కాపాడుకునేలా, బనకచర్ల ప్రాజెక్ట్ ను అడ్డుకోవాలని, అందుకు యువత సన్నద్ధం కావాలని జట్టి రాజేందర్ విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నాయకులు రాష్ట్ర నాయకులు కందికొండ తిరుపతి మరియు కే యు నాయకులు పస్తం అనిల్, సురేష్ వినయ్ రాజేష్ ప్రభు నిఖిల్ మరియు ఫార్మసీ, ఇంగ్లీష్ విభాగాల విద్యార్థులు పాల్గొన్నారు.



# శ్రీలీలకు తోడుగా రాశీఖన్నా చేరిక

## ఉస్తాద్ భగత్ సింగ్‌లో మరో హీరోయిన్

పవన్ కల్యాణ్ ,హరీశ్ శంకర్ కాంబినేషన్‌లో తెరకెక్కుతోన్న చిత్రం 'ఉస్తాద్ భగత్‌సింగ్' సినిమా అప్‌డేట్స్ కోసం పవన్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజాగా వారికి ఈ టీమ్ ఓ అప్‌డేట్‌ను అందించింది. ఇందులో శ్రీలీలతో పాటు మరో కథానాయిక కూడా ఉన్నట్లు- తెలుపుతూ పోస్టర్‌ను పంచుకుంది. ఉస్తాద్ భగత్‌సింగ్'లో నటి రాశీఖన్నా భాగమైనట్లు ఎన్నో రోజులుగా వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. ఇప్పుడీ విషయాన్నే దర్శక నిర్మాతలు అధికారికంగా ప్రకటిస్తూ పోస్టర్ విడుదల చేశారు. ఇందులో ఆమె 'శ్లోక' పాత్రలో కనిపించనున్నట్లు వెల్లడించారు. తన పాత్రతో సినిమాకు మరింత అందాన్ని తెస్తుందన్నారు. ప్రస్తుతం ఆమె షూటింగ్‌లో పాల్గొంటున్నట్లు- చెప్పారు. ఇప్పటికే ఈ సినిమాలో శ్రీలీల భాగమవగా ఇప్పుడు రాశీ కూడా ఇందులో నటిస్తుండడం మరింత ఆసక్తిగా మారింది. గబ్బర్‌సింగ్' తర్వాత పవన్‌కల్యాణ్, హరీశ్ శంకర్ కాంబోలో రూపొందుతోన్న ఈ చిత్రంపై ప్రేక్షకులు భారీ అంచనాలు పెట్టుకున్నారు. ఇందులో పవన్ కల్యాణ్ పోలీస్ పాత్రలో కనిపించనున్నారు. ఇకపోతే పవన్ నటించిన 'హరి హర వీరమల్లు' జులై 24న విడుదల కానుంది. ఈసందర్భంగా నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో పవన్ లుక్‌కు అందరూ ఫిదా అయ్యారు. దీనిపై ఓ అభిమాని పోస్ట్ పెట్టగా.. దానికి హరీశ్ శంకర్ సరదాగా రిప్లై ఇచ్చారు. పవన్ ఉస్తాద్ లుక్ అదిరిపోయింది. ఓ అభిమానిగా హరీశ్ శంకర్ ఆయన్ని అద్భుతంగా చూపించనున్నారని అర్థమవుతోందని పోస్ట్ పెట్టారు. దీనికి దర్శకుడు రిప్లై ఇస్తూ.. 'తరతరాలుగా.. నరనరాల్లో ఆయనపై అభిమానం ఉప్పొంగుతోంది' అని అన్నారు.

# ఎన్టీఆర్ కోసం కథం సిద్ధం చేస్తున్న బాబీ

టాలీవుడ్ యంగ్ దర్శకుడు బాబీ బ్యాక్ టు బ్యాక్ హిట్స్‌తో స్టార్ దర్శకుడిగా మారుతున్నాడు. ఈ ఏడాది ఆరంభంలో నందమూరి బాలకృష్ణతో డాకు మహారాజ్ ను డైరెక్ట్ చేసిన బాబీ సూపర్ హిట్ అందుకున్నాడు. ముఖ్యంగా బాబీ గత సినిమాల కంటే డాకు మహారాజ్ ను టెక్నీకల్ గా, విజువల్ గా అద్భుతంగా తెరకెక్కించాడనే పేరు తెచుకున్నాడు. అటు చిరుకు వాల్తేర్ వీరయ్య, ఇటు బాలయ్యకు డాకు మహారాజ్ తో సీనియర్ హీరోలను బాబీ బాగా హ్యాండిల్ చేయగలడు అని నిరూపించాడు. డాకు మహారాజ్ వచ్చి దాదాపు ఆరు నెలలు దాటుతోంది. చిరుతో మరో సినిమా చేయబోతున్నాడు అని ఆ మధ్య టాక్ వినిపించింది. కానీ చిరు ఇతర సినిమాలతో బిజీగా ఉన్నాడు. అలాగే బాలయ్యతో కూడా మరో సినిమా చేయబోతున్నాడని కూడా టాక్ కూడా ఉంది. గోపీచంద్ మలినేనితో బాలయ్య చేయబోతున్న సినిమా తర్వాత బాబీ సినిమా ఉండే ఛాన్స్ ఉంది. అయితే ఇప్పుడు మరొక న్యూస్ టాలీవుడ్‌లో హల్ చల్ చేస్తోంది. యంగ్ టైగర్ ఎన్టీఆర్ కోసం దర్శకుడు ఓ కథ రెడీ చేస్తున్నాడట. ఈ సినిమా పూర్తిగా అవుట్ అండ్ అవుట్ హై యాక్షన్ గా ఉండబోతుందట. డాకు మహారాజ్ లోని యాక్షన్ ఎపిసోడ్స్ కు విశేషమైన ఆదరణ లభించింది. ఇప్పుడు అంతే స్థాయి హై యాక్షన్ తో పవర్ఫుల్ స్టోరీ రాస్తున్నాడట బాబీ. గతంలో వీరి కంబోలో వచ్చిన జై లవ కుశ సూపర్ హిట్ గా నిలిచింది. వరుస సినిమాలను లైన్ లో పెట్టిన బాబీతో సినిమాను ఎప్పుడు చేస్తాడనేది ఇప్పుడు చర్చ.







# 'అవతార్ 3' సూపర్ అప్‌డేట్

ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రేమికులను కట్టిపడేయగల సత్తా ఉన్న దర్శకుడు జేమ్స్ కామెరూన్. ఆయన దర్శకత్వంలో 2009 సంవత్సరంలో వచ్చిన అవతార్ సినిమాను అప్పట్లో అద్భుతం, మహా అద్భుతం అనుకోవడం జరిగింది. 2022లో అంతకు మించి అన్నట్లుగా అవతార్ 2 తో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. ఆయన అవతార్ కోసం సృష్టించిన ప్రపంచంను ప్రేక్షకులు మరోసారి ఆస్వాదించారు. మరో వరల్డ్ బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్ విజయాన్ని అవతార్ 2 దక్కించుకున్న విషయం తెల్సిందే. అవతార్ 2 తో పాటు అవతార్ 3 ని సైతం జేమ్స్ కామెరూన్ ప్రకటించిన విషయం తెల్సిందే. 2022లో అవతార్ 2 రాగా, 2025 లో అవతార్ 3 రానున్నట్లు ప్రకటించారు. అవతార్ 2 ను 2022, డిసెంబర్ 16న విడుదల చేయడం జరిగింది. అవతార్ 3 సినిమాను 2025, డిసెంబర్ 19న ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నారు. ఈ విషయాన్ని మరోసారి అధికారికంగా ప్రకటిస్తూ అవతార్ 3 కొత్త పోస్టర్‌ను దర్శకుడు జేమ్స్ కామెరూన్ విడుదల చేశారు. అవతార్ సినిమా ట్రైలర్ ను ఈనెలలోనే ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నారు. అవతార్ 3 సినిమా యొక్క మొదటి ట్రైలర్‌ను హాలీవుడ్ మూవీ 'ది ఫెంటాస్టిక్ ఫోర్ : ఫస్ట్ స్టెప్స్' సినిమాతో రిలీజ్ చేయబోతున్నారు. ట్రైలర్ ను ఈ సినిమా స్క్రీనింగ్‌కు ముందు ప్రదర్శించబోతున్నట్లుగా హాలీవుడ్ వర్గాల ద్వారా తెలుస్తోంది. అవతార్ 3 ట్రైలర్ అంచనాలను మించి ఉంటుందని తెలుస్తోంది.

# తెలుగు రాష్ట్రాల్లో పండుగ వాతావరణం

పవన్ కళ్యాణ్‌కి ఉన్న ఫ్యాన్ ఫాలోయింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. టాలీవుడ్‌లో అత్యధిక ఫ్యాన్ బేస్ ఉన్న హీరోల జాబితాలో పవన్ కళ్యాణ్ ముందు వరుసలో ఉంటాడు. పైగా పవన్ ఫ్యాన్స్ యావరేజ్ ఏజ్ 25 ఏళ్ల నుంచి 30 ఏళ్లు అని చెప్పుకోవచ్చు. అందుకే ఆయన సినిమా విడుదల కాబోతుంది అంటే రచ్చ మామూలుగా ఉండదు. ఆయన నుంచి సినిమా వచ్చి చాలా కాలం అయింది. ఆయన రాజకీయాల్లో బిజీ కావడం, ఆ తర్వాత ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకోవడం వంటి కారణాల వల్ల సినిమాలు ఆలస్యం అవుతూ వచ్చాయి. నాలుగు.. ఐదు ఏళ్ల క్రితం ప్రారంభం అయిన ఈ సినిమాలను పవన్ కళ్యాణ్ ఇప్పుడు పూర్తి చేసి ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేందుకు రెడీ అయ్యారు. క్రిష్ దర్శకత్వంలో మొదలైన హరిహర వీరమల్లు సినిమా ఆలస్యం కావడంతో దర్శకుడి చేతులు మారింది. జ్యోతి కృష్ణ దర్శకత్వంలో పూర్తి అయిన ఈ హరిహర వీరమల్లు సినిమాను జులై 24న ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నారు. మరో రెండు రోజుల్లో సినిమా విడుదలకు సిద్దంగా ఉంది. ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో టికెట్ల రేట్ల విషయంలో ఒక క్లారిటీ వచ్చింది. అడ్వాన్స్ బుకింగ్స్ మొదలు అయ్యాయి. పవన్ ఎప్పుడూ లేనిది ఈ సినిమా విషయంలో చాలా నమ్మకంగా మాట్లాడుతున్నారు. ఎప్పుడూ సినిమా ప్రమోషన్‌లో భాగంగా మీడియా ముందుకు రాని పవన్ కళ్యాణ్ ఈసారి మీడియాతో మాట్లాడాడు, ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో కూడా చాలా గట్టిగానే తన వాయిస్‌ను సినిమా గురించి వినిపించారు. పవన్ మాటలతో రెచ్చి పోయిన ఫ్యాన్స్ ఫస్ట్ డేను ఎంజాయ్ చేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. సింగిల్ స్క్రీన్ థియేటర్లను అలంకరించే పని ఇప్పటికే ప్రారంభం అయ్యింది. క్వింటాల్స్ లో పేపర్స్‌ను థియేటర్‌లలో జల్లేందుకు గాను అభిమానులు ఇప్పటికే కట్టింగ్స్ రెడీగా పెట్టుకున్నారు. అంతే కాకుండా భారీ కటౌట్‌లు, హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలు ఇలా చెప్పుకుంటూ పోతే తెలుగు రాష్ట్రాల్లో



సినిమా విడుదల కాబోతున్న థియేటర్ల వద్ద పండుగ వాతావరణం ఇప్పటికే ప్రారంభం అయింది. సింగిల్ స్క్రీన్ థియేటర్లు గత రెండు మూడు నెలలుగా మినిమం ప్రేక్షకులు లేక పోవడం వల్ల మెయింటనెన్స్ లేకుండా ఉన్నాయి. ఇప్పుడు వాటి దుమ్ము దులిపేందుకు యాజమాన్యాలు సిద్ధం అవుతున్నాయి.


# మేఘాలాయ ఘటన ఆధారంగా మూవీ

## ర్యూమర్లను ఖండించిన అమీర్ బృందం

సితారే జమీన్ పర్ విజయం తర్వాత బాలీవుడ్ మిస్టర్ ఫర్‌ఫెక్ట్ ఆమిర్ ఖాన్ తన తదుపరి ప్రాజెక్ట్‌గా మేఘాలయ 'హనీమూన్ మర్డర్ కేసు' ను తీయబోతున్నట్లు బాలీవుడ్ మీడియాలో వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. కొత్తగా పెళ్లయిన రాజా రఘువంశీ హత్యకు గురికావడం, అతని భార్య సోనమ్ ఈ కేసులో నిందితురాలిగా ఉండటం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ సంఘటన ఆధారంగా ఆమిర్ ఖాన్ ఒక క్రైమ్ థ్రిల్లర్ నిర్మించేందుకు ఆసక్తిగా ఉన్నారని, కేసు వివరాలను నిశితంగా పరిశీలిస్తున్నారని వార్తలు వచ్చాయి. అయితే ఈ వార్తలన్నీ అవాస్తవాలని ఆమిర్ ఖాన్ తన టీమ్ ద్వారా స్పష్టం చేశారు. మేఘాలయ హత్య కేసు ఆధారంగా తాను ఎటు-వంటి సినిమాను తెరకెక్కించడం లేదని ఆమిర్ తెలిపారు. మరోవైపు ఆమిర్ ఖాన్ ప్రస్తుతం తన నిర్మాణ సంస్థలో పలు ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉన్నారు. ఇప్పటికే తన కొడుకుతో ఎక్‌దిన్ చిత్రాన్ని నిర్మిస్తున్న ఆయన తమిళ దర్శకుడు లోకేష్ కనగరాజ్‌తో కలిసి ఒక సూపర్ హీరో సినిమా చేయనున్నారు. ఇది 2026 ద్వితీయార్థంలో షూటింగ్ ప్రారంభమయ్యే అవకాశం ఉంది. అలాగే 'మహాభారతం' అనే తన డ్రీమ్ ప్రాజెక్ట్‌పై కూడా పనిచేస్తున్నారు.

--------------

# సన్ ఆఫ్ సర్దార్ 2.. ట్రైలర్ విడుదల




బాలీవుడ్ నటుడు అజయ్ దేవ్‌గణ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం సన్ ఆఫ్ సర్దార్ 2. విజయ్ కుమార్ అరోరా ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. మృణాల్ థాకుర్ కథానాయికగా నటించబోతుంది. రాజమౌళి దర్శకత్వంలో సునీల్ హీరోగా వచ్చిన మర్యాద రామ సినిమాను హిందీలో సన్ ఆఫ్ సర్దార్ అని రీమేక్ చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఇదే సినిమాకు సన్ ఆఫ్ సర్దార్ 2 అంటూ సీక్వెల్‌ను తీసుకువస్తున్నారు మేకర్స్. ఇప్పటికే ఫస్ట్‌లుక్‌తో పాటు- -ట్రైలర్‌ను విడుదల చేయగా.. ప్రేక్షకులను ఆకట్టుకుంది. అయితే ఈ సినిమాను మొదటగా జూలై 25న విడుదల చేయబోతున్నట్లు- ప్రకటించిన చిత్రబృందం అనుకోని కారణాల వలన వారం వాయిదా వేసింది. దీంతో ఈ చిత్రం జూలై 31న ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్లు- ప్రకటించింది. ఈ సందర్భంగా మూవీ నుంచి కొత్త ట్రైలలర్‌ను పంచుకుంది.

# కోపాన్ని వదిలేయమన్న రజనీ: మోహన్ బాబు



రజనీకాంత్ తనకు బెస్ట్ ఫ్రెండ్ అని నటుడు మోహన్‌బాబు చెప్పారు. తాజాగా ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన రజనీకాంత్‌తో తనకున్న స్నేహాన్ని గుర్తుచేసుకున్నారు. ఐదు దశాబ్దాలకు పైగా తమ మధ్య అనుబంధం ఉందని తెలిపారు. రజనీకాంత్ గొప్ప వ్యక్తిత్వం ఉన్న మనిషి. మా ఇద్దరి మధ్య 50 ఏళ్లకు పైగా అనుబంధం ఉంది. నేను అతడిని 'ఏయ్ బ్లడీ తలైవా' అని ముద్దుగా పిలుస్తాను. మా మధ్య అంత చనువు ఉంది. 50 ఏళ్ల క్రితం మా వద్ద ఏమీ లేనప్పుడు నటులుగా పరిచయం కాకముందు మద్రాసు ప్లాట్‌ఫామ్‌పై మొదటిసారి కలుసుకున్నాం. అప్పటినుంచి మా బంధం కొనసాగుతోంది. రోజులో కనీసం 3, 4 సార్లైనా మెసేజ్ చేసుకుంటాం. ఇటీవల కలిసినప్పుడు అతడు ఒకమాట చెప్పాడు. 'నాకు గతంలో ఎంత కోపం ఉండేదో నీకు తెలుసు. నేను తర్వాత కాలంలో దాన్ని వదిలేశాను. నువ్వెందుకు వదల్లేకపోతున్నావు. పుస్తకాలు చదవడం కాదు.. అందులోని సారాంశాన్ని అర్థం చేసుకొని కోపాన్ని వదిలెయ్' అని సలహా ఇచ్చాడు' అని మోహన్‌బాబు గుర్తుచేసుకున్నారు. రజనీ హైదరాబాద్ వచ్చిన ప్రతిసారీ మోహన్‌బాబుని కలుస్తుంటారు. ఈవిషయాన్ని సందర్భం వచ్చినప్పుడల్లా ఇద్దరూ వెల్లడిస్తూనే ఉంటారు.

